


RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 272 సోమవారం, అక్టోబర్ 19 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

# ప్రొబేషన్ పూర్తి కాకుండానే ఇంక్రిమెంట్లు.. ఇంటర్ విద్యాశాఖలో నిబంధనల బేఖాతరు!

■ **కోర్టు ధిక్కరణ నోటీసులతో అధికారుల్లో కలవరం.**

**సిద్దిపేటలో పలువురు ప్రిన్సిపాళ్లపై ఆరోపణలు**

**సిద్దిపేట/హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం**

ఇంటర్మీడియట్ విద్యాశాఖలో కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల ఇం క్రిమెంట్ల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. సర్వీస్ నిబ ంధనల ప్రకారం ప్రొబేషన్ ప్రక్రియ పూర్తయి, అధికారికంగా ఖ రారైన తర్వాతే వర్తించే ఆర్థిక ప్రయోజనాల విషయంలో నిబ ం ధనలు పాటించలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిద్దిపేట జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రొ బేషన్ ఖ రారు కాకముందే కొంతమంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకు ఇంక్రిమెంట్లు మంజూరు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**ఆరు కళాశాలల నుంచి అండర్‌టేకింగ్‌లు?**

హుస్నాబాద్, దుబ్బాక, కొండపాక, గజ్వేల్ బాలుర, గజ్వేల్ బాలికల, మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి అండర్‌టేకింగ్‌లు తీసుకుని ఇంక్రిమెంట్లు మంజూరు చేసినట్లు సమాచారం. అయితే ఈ ప్రక్రియ వెనుక నిబంధనలు ఏ మేరకు పాటించారన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ప్రొబేషన్ పూర్తికాకుండానే ఆర్థిక ప్రయోజనం కల్పించడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**న్యాయస్థానం నోటీసులతో కలకలం**

ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను పరిశీలించిన న్యాయ స్థానం సంబంధిత అధికారుల వ్యవహారంపై వివరణ కోరుతూ కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. నిబం ధనల అమలులో నిర్లక్ష్యం వహించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో సమాధానం ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది.

**ఉన్నతాధికారులపైనా బాధ్యత?**

ఈ వ్యవహారంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ఇంటర్ విద్యా డైరెక్టర్, వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు, సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ల పేర్లు కూడా న్యాయపరమైన ప్రక్రియలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ నిధుల మం జూరులో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై శాఖా పరమైన చర్యలతో పాటు చెల్లింపుల రికవరీకి కూడా అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. అయితే కోర్టు విచారణ, అధికారుల వివరణల తర్వాతే అసలు బాధ్యత ఎవరిదన్నది స్పష్టమయ్యే అవకాశం ఉంది.




# తెలంగాణ జూడాల. కోరికలు వెంటనే నెరవేర్చండి




**(హైదరాబాద్ జోర్దార్ హెల్త్ ప్రతినిధి )**

**1. రాష్ట్రవ్యాప్తంగా వైద్యుల ఐక్య కవాతు:**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఇంటర్న్ షిప్ చేస్తున్న విదేశీ వైద్య పట్టభద్రులు అందరూ హైదరాబాద్ లోని జలవిహార్ వద్ద సమావేశమయ్యారు. అక్టోబర్ 17న సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల 30 నిమిషాల వరకు జలవిహార్ నుండి ప్రజా వేదిక వరకు శాంతియుతంగా కవాతు నిర్వహించారు. ఈ కవాతులో వారు తమ సమస్యలను, తమ వ్యక్తిగత అనుభవాలను, భత్యంలో అసమానతలు మరియు ఇంటర్న్ షిప్ పరిస్థితులపై ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలకు, మాధ్యమ ప్రతినిధులకు వివరించారు.

**2. మూడు ప్రధాన డిమాండ్లు:**

మొదటి డిమాండ్ – సమాన భత్యం:
భారతీయ వైద్య పట్టభద్రులతో సమానంగా, అర్హులైన విదేశీ వైద్య పట్టభద్రుల ఇంటర్న్ లకు కూడా నెలకు 29,792 రూపాయల భత్యం చెల్లించాలి.

**రెండవ డిమాండ్‌ పెండింగ్ బకాయిల విడుదల:**
జనవరి 2026 నుండి ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న అర్హులైన బకాయిలన్నింటినీ సమాన్యం రేటు ప్రకారం వెంటనే విడుదల చేయాలి.

మూడవ డిమాండ్ – ప్రతీకార చర్యలు వద్దు:
శాంతియుతంగా నిరసన తెలిపినందుకు ఇంటర్న్ షిప్ కాలాన్ని అన్యాయంగా పొడిగించడం లేదా శిక్షార్హమైన చర్యలు తీసుకోవడం చేయకూడదు.

**3. ప్రభుత్వానికి విజ్ఞప్తి – లిఖితపూర్వక ఉత్తర్వులు ఇవ్వాలి:**

ఈ డిమాండ్లను పరిష్కరించడానికి ఆరోగ్య శాఖ మరియు సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని, అధికారిక లిఖితపూర్వక ప్రభుత్వ ఉత్తర్వును వెంటనే జారీ చేయాలని ఇంటర్న్ లు వేడుకుంటున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు అధికారిక లిఖితపూర్వక హామీ ద్వారా నెరవేరే వరకు తమ శాంతియుత పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కవాతు తెలంగాణ విదేశీ వైద్య పట్టభద్రుల

# అర్హులకు అన్యాయం.. అనర్హులకు అందలం!

■ **ఫేక్ సర్టిఫికెట్లు అక్రమ ప్రమోషన్లు.. సీనియారిటీ జాబితాలో అవకతవకలపై ఆరోపణలు**

**హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం**

విద్యాశాఖలో అర్హత కలిగిన వారికి అన్యాయం జరుగుతుండగా, నకిలీ ధ్రువపత్రాలు సమర్పించిన అనర్హులకు ప్రయోజనాలు కల్పిస్తున్నారంటూ క్వాలిఫైడ్ గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్ అసోసియేషన్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఫేక్ సర్టిఫికెట్లు, అక్రమ ప్రమోషన్లు, నిబంధనలకు విరుద్ధమైన సీనియారిటీతో కొందరు ప్రయోజనం పొందుతున్నారని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసింది. నకిలీ అభ్యర్థులను గుర్తించాల్సిన అధికారులు అనుమానాస్పద ధ్రువపత్రాలను సైతం సరైన పరిశీలన లేకుండా స్వీకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని అసోసియేషన్ పేర్కొంది. రాజకీయ నాయకులు, కొందరు అధికారులు, సంఘాల పేరుతో వ్యవహరిస్తున్న వ్యక్తులు, కొందరు ప్రిన్సిపాళ్ల పాత్రపై కూడా విచారణ జరపాలని కోరింది. నగరంలోని ఓ కళాశాలలో ఫేక్ అభ్యర్థులను కాపాడేందుకు ప్రయత్నాలు జరిగినట్లు సమాచారం ఉందని తెలిపింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిబంధనల ప్రకారం ఎంపికై ప్రమోషన్లకు అర్హత పొందిన అధ్యాపకులను పక్కనపెట్టి, అనర్హులకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. వివిధ డ్యూటీలు, బదిలీల పేరుతో అర్హులైన వారికి పదోన్నతులు ఆలస్యం చేస్తున్నారని ఆరోపించింది. అర్హత ఉన్న వారికి తక్షణమే ప్రిన్సిపాల్ పదోన్నతులు కల్పిం చడంతో పాటు, జాప్యం జరిగిన కాలానికి నోషనల్ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేసింది. సీనియారిటీ జాబితాలో నిబంధనలకు విరుద్ధంగా పేర్లు చేర్చినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని, బాధ్యులుగా తేలిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. అక్రమ లావాదేవీల ఆరోపణలపైనా విచారణ జరిపి, నకిలీ అభ్యర్థులను ప్రోత్సహించిన వ్యక్తులను చట్టప్రకారం శిక్షించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఫేక్ సర్టిఫికెట్ల ఆధారంగా ప్రయోజనాలు పొందిన వారు ఉంటే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటు, అర్హులైన ప్రభుత్వ డిగ్రీ లెక్చరర్ల సీనియారిటీ, ప్రమోషన్ హక్కులను కాపాడాలని క్వాలిఫైడ్ గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. టి.ఎస్. ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డా. బి. బాలయ్య ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖలో పారదర్శకత కోసం ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.




# పెద్దపల్లి కలెక్టరేట్‌లో అసలు ఏం జరుగుతోంది?

**అవినీతి ఆరోపణలపై అధికారుల మౌనం ఎందుకు?**




**పెద్దపల్లి జోర్దార్ నిఘా విభాగం**

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై వరుసగా వార్తలు ప్రచురితమవుతున్నా సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన స్పందన కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆరోపణలకు సంబంధించి ఆధారాలతో కథనాలు వెలువడుతున్నప్పటికీ విచారణ చేపట్టకపోవడం, వాస్తవాలను వెల్లడించేందుకు అధికారులు ముందుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కలెక్టరేట్‌లో ఎవరు ఏ విధంగా వ్యవహరిస్తున్నారు? అధికారుల పర్యవేక్షణలోనే అన్ని వ్యవహారాలు సాగుతున్నాయా? లేక కొందరు సిబ్బంది, అధికారుల అండతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలు నిజమైతే వాటిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ స్పందించి కలెక్టరేట్‌లోని సంబంధిత వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని కోరుతున్నారు. అధికారుల మౌనం మరిన్ని అనుమానాలకు దారితీయకుండా పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# బంగారు బతుకమ్మకు వందనం

బతుకునిచ్చినావే బడుగు జీవుల బతుకమ్మ
తొమ్మిది రోజులు నిన్ను పూలతో కొలుస్తామమ్మా
ప్రకృతిని పరమాత్మగా పూజించే పల్లె ప్రజల ప్రసాదానివమ్మా
కుల మత కలతలు లేని ఆడపడుచుల ఆత్మ గౌరానివమ్మా

బతుకమ్మ పూజలో మీరే పురోహితులమ్మా
పూల పరిమళం పుడమి సిగలోని వెలుగులు మీరమ్మా
తన్మయంగా పరిచిన తంగేడు సుమములమ్మా
పూల గుత్తులతో తరలివచ్చిన తరుణాలోయమ్మా

అనురాగ ఆడపడుచుల గుండెల నిండా ఆనందమమ్మా
బంతిపూల సొగసు బతుకమ్మకు అందలమమ్మా
చామంతుల వన్నెల చల్లని పరవశవమ్మా
నీలి మబ్బు తెలరలోన వెల్లివిరిసిన సింగిడివమ్మా

మట్టి పరిమళంలో మమతలు నిండిన సంబరాలమ్మా
పచ్చని పొలాల ఒడిలో సుస్వరాల పాటలమ్మా
నేలమ్మ ఎదపై పరువపు విరుల సొగసులమ్మా
చిందులతో ఆడి పాడి కనువిందు చేసే అతివలోయమ్మా

సర్వలోకాలకు సద్గతిని కలిగించే స్వరూప రూపిణివమ్మా
ప్రకృతిని ప్రకాశింపచేసే ప్రసూనముల పరువమమ్మా
కోలాహలములతో కొలాటమాడే కొండంత దైవానివమ్మా
సద్దుల బతుకమ్మ సంబరాలు తీర్చగ మళ్లీ రావమ్మా
మా బంగారు తల్లి బతుకమ్మా......
నీకు వందనమోయమ్మా



జక్కు కృష్ణమూర్తి గౌడ్
తెలుగు భాషోపాధ్యాయుడు,
9912328949

# గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు
## ఘనంగా గోపా కార్యక్రమం

**ఖమ్మం జోర్దార్ ప్రతినిధి:** గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు డా. బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గోపా రాష్ట్ర అధ్యక్షుడు డా. బండి సాయన్న గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం అందించారు. విద్య కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదని, జ్ఞానం, సంస్కారం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, సామాజిక బాధ్యతను పెంపొందించే గొప్ప ఆయుధమని డా. బండి సాయన్న గౌడ్ అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు అందించే నిజమైన ఆస్తి నాణ్యమైన విద్యేనని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.



గౌడ సమాజంలోని విద్యార్థులు విద్య, ఉద్యోగం, వ్యాపారం, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో రాణించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవడంతో పాటు తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. తల్లి దండ్రులను ఆదరించని సంతానం నిజమైన అభివృద్ధిని సాధించడం కష్టమని అన్నారు. గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తమ విద్యాభ్యాస సమయంలో ప్రోత్సాహం లేకపోయినా పట్టుదలతో రాష్ట్రస్థాయికి ఎదిగామని, నేటి విద్యార్థులకు తల్లిదండ్రులు, విద్యాసంస్థలతో పాటు గోపా వంటి సంస్థల ప్రోత్సాహం అందుబాటులో ఉందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిద శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, జాయింట్ సెక్రటరీ డా. రంజిత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి గండు యాదగిరి గౌడ్, డా. గోపగాని సురేందర్ గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, అమరగాని వెంకన్న గౌడ్,
డా. శ్రీదేవి గౌడ్, డా. శివాజీ గౌడ్, డా. నల్లమాస కృష్ణ గౌడ్, అడ్వకేట్ తిరు మలరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర సహ అధ్యక్షులుగా
## చందా రాజేందర్

**వరంగల్ జోర్దార్ ప్రతినిధి:** పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఎన్నికల్లో వరంగల్ జిల్లా నల్ల బెలల్లి మండలం మూడు చెక్కల పల్లి పి ఎస్ హెచ్ ఎం చందా రాజేందర్ రాష్ట్ర సహా అధ్య క్షులు గా నియామకం అయ్యారు.పి ఆర్ టీ యు సంఘం లో పని చేస్తూ సంగ బలోపేతం కి కృషి చేస్తున్నారు.వారి ప్రతిభ అంకిత భావం గుర్తించి రాష్ట్ర శాఖ లో
ఏకగ్రీవంగా రాజేందర్ ఎన్నిక ఎన్నికైనట్లు ఉడుత రాజేందర్ బానోత్ కృష్ణ లు తెలిపారు.
ఎన్నికయిన రాష్ట్ర నూతన అసోసియేటెడ్ ప్రెసిడెంట్ చందా రాజేందర్ మాట్లాడుతూ..."సంఘ సభ్యుల సంక్షేమం కోసం,సంఘ బలోపేతం కోసం మరింతగా కృషి చేస్తామన్నారు".ఈ ఎన్నికకు సహకరించిన పీఆర్టీయు టీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ రవీందర్ రెడ్డి ఎన్ మహేందర్ మరియు ఎం ఎల్ సి పి శ్రీపాల్ రెడ్డి,రాష్ట్ర సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సుంకరి బిక్షం గౌడ్, బట్టాపురం మధుసూధన్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.



# కీబోర్డుకు విరామం
## బతుకమ్మతో సంబరాల సందడి!

- కీబోర్డు మోతకు కాసేపు విరామం..
- బతుకమ్మ ఆటపాటలతో మనసుకు ఉల్లాసం..!
- పద్మాక్షి గుట్టలో మహిళల కేరింతలు..
- ఆటపాటలతో ఆనందోత్సాహాలు!

**హన్మకొండ, పద్మాక్షి గుట్ట జోర్దార్ టీమ్:**

**ఉద్యోగ ఒత్తిడికి విరామం.. బతుకమ్మతో సందడి!**
నిత్యం కంప్యూటర్ల ముందు కూర్చొని కీబోర్డులపై వేళ్లు కదిపే సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు.. బతుకమ్మ పండుగ సందర్భంగా ఉద్యోగ ఒత్తిడికి కాసేపు విరామమిచ్చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. హన్మకొండలోని పద్మాక్షి గుట్ట పరిసరాల్లో ఆహ్లాదకర వాతావరణంలో సాగిన ఈ వేడుకలు మహిళల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.

**కీబోర్డును పక్కనపెట్టి.. బతుకమ్మ చుట్టూ!**
సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న ఆరుగురు ఉద్యోగినులతో పాటు పలువురు ఉద్యోగులు ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. నిఖిల, అఖిల, సింధు, ఆమని తదితరులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నిత్యం పని ఒత్తిడి, కంప్యూటర్ స్క్రీన్లు, కీబోర్డుల మధ్య గడిపే వీరు.. వాటన్నింటినీ కాసేపు పక్కనపెట్టి బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఉత్సాహంగా ఆడిపాడారు.

**పద్మాక్షి గుట్టలో మహిళల కేరింతలు!**
బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ పాటలు ఆలపిస్తూ, చప్పట్లు కొడుతూ ఆనందంగా గడిపారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ నవ్వులు, కేరింతల మధ్య వేడుకలను ఆస్వాదించారు. తోటి ఉద్యోగినులు, స్నేహితులతో కలిసి ప్రకృతి ఒడిలో గడిపిన సమయం వారికి మధురానుభూతిని అందించింది. రోజువారీ ఉద్యోగ బాధ్యతల నుంచి కాసేపు దూరంగా ఉంటూ మనసుకు ప్రశాంతతను పొందారు.





**ఆధునిక ఉద్యోగ జీవితంలోనూ సంప్రదాయాలకు పెద్దపీట!**
సాంకేతిక రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకూడదనే సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయి. కీబోర్డులపై వేళ్లు కదిపే చేతులే.. బతుకమ్మ చుట్టూ చప్పట్లు కొడుతూ సంప్రదాయ ఆటపాటల్లో మునిగిపోవడం ప్రత్యేకతగా నిలిచింది. మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రాధాన్యాన్ని ఈ సంబరాలు మరోసారి గుర్తు చేశాయి.

**ఆటపాటలతో ఉత్సాహం.. సంప్రదాయాలతో అనుబంధం!**
ఉద్యోగ జీవితంలోని ఒత్తిడిని కాసేపు పక్కనపెట్టి, సంప్రదాయాల సాక్షిగా పద్మాక్షి గుట్టలో సాగిన బతుకమ్మ వేడుకలు పాల్గొన్న మహిళలకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పంచాయి. ఆధునిక ఉద్యోగ జీవితంలోనూ తెలంగాణ పండుగల పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ, ఆటపాటలతో ఉత్సాహంగా గడిపామని సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు, ఇతర ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

# రెప్పపాటులో ప్రమాదం..
## బోల్తాపడిన కారు

- స్వల్ప గాయాలతో బయటపడిన సెంటినరీ కాలనీ డ్రైవర్ వెంకటేష్

**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:** సిద్ధిపల్లి--రాజాపూర్ గ్రామాల మధ్య ఆదివారం కారు టైరు అకస్మాత్తుగా పేలడంతో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది.
ఈ ప్రమాదంలో సెంటినరీ కాలనీకి చెందిన డ్రైవర్ వెంకటేష్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు.వివరాల్లోకి వెళ్తే.. జక్కుల రాములు కుటుంబాన్ని పుట్టపాకలో దింపి తిరిగి వస్తుండగా సిద్ధిపల్లి--రాజాపూర్ గ్రామాల మధ్య కారు టైరు ఒక్కసారిగా పేలింది. దీంతో అదుపుతప్పిన కారు బోల్తాపడినట్లు తెలిసింది. ఈ ఘటనలో డ్రైవర్ వెంకటేష్‌కు స్వల్ప గాయాలు కాగా, ప్రాణాపాయం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వాహనాల టైర్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు





# ప్రశాంత్ కుమార్ వైద్యానికి
## 2 లక్షల ఎల్‌ఓసీ

**వికారాబాద్,(జోర్దార్ పేపర్ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అత్వెల్లి గ్రామానికి చెందిన కొంపల్లి ప్రశాంత్ కుమార్ వైద్య ఖర్చుల కోసం తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ రూ.2 లక్షల ఎల్‌ఓసీ అందజేశారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రశాంత్ కుమార్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. స్పీకర్‌కు బాధిత కుటుంబ సభ్యులు సత్తయ్య దంపతులు, గ్రామ ఉపసర్పంచ్ శాంతమ్మ కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి,జోర్దార్ ప్రతినిధి:** పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ సందడి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ మన ఆడపడుచుల ఆత్మీయతకు నిదర్శనమని పేర్కొన్నారు.
ఇలాంటి పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని అన్నారు.
రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# బీజేవైఎం జూలపల్లి మండల
## అధ్యక్షుడిగా నాగుల అన్వేష్

- యువమోర్చా బలోపేతానికి కృషి చేస్తా.. అన్వేష్

**పెద్దపల్లి, జోర్దార్ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ యువమోర్చా (బీజేవైఎం) జూలపల్లి మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నాగుల అన్వేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రామగిరి అఖిల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నాగుల అన్వేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి, యువమోర్చా బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ యువతను సంఘటితం చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు రామగిరి అఖిల్‌కు నాగుల అన్వేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పద్మశాలి సంఘ భవనానికి
## భూమి పూజ



**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా పద్మశాలి సంఘశీ ం తాలూకా పద్మశాలి సంఘం విజ్ఞప్తి మేరకు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు బోథ్ మండలం ధన్నూర్ (బి) గ్రామంలో పద్మశాలి సంఘనికి షెడ్డుకు నిర్మానికి 5 లక్షల నిధలు మంజూరు చేయడం జరిగింది. అలాగే షెడ్డుకు భూమిపూజా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు జక్కుల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్, తాలూకా అధ్యక్షులు అనుమల ఉశన్న, తాలూకా ప్రధాన కార్యదర్శి కొక్కుల ఆడేల్లు, తాలుక కోశాధికారి బాస దత్తు, తాలూకా ఉపాధ్యక్షులు ఆల్వాల శంకర్, బస సాయి కృష్ణ, బండారి నర్సింగ్, బండి నర్సింగ్, ధన్నూర్ గ్రామ అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు సామల సంతోష్, అసలా సాధశివ్, ఐట్ల నారాయణ, పాముల గంగారాం, ధోపతి రాజేశ్వర్, మోర సురేష్కొండా ఎర్రన్న మరియు పద్మశాలి కుల బంధువులు పాల్గొనడం జరిగింది,

# కోటిపల్లి ఎస్సైగా
## మీనాక్షి బాధ్యతల స్వీకరణ

**వికారాబాద్,జోర్దార్ పేపర్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండల నూతన ఎస్సైగా మీనాక్షి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.
మండలంలో ఎలాంటి అరాచకాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిం చేందుకు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు.



RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

సోమవారం,
అక్టోబర్ 19 2026



## దివ్యాంగురాలికి రూ.50 వేల ఆర్థిక సాయం



**వికారాబాద్,(జోర్దార్ పేపర్ ప్రతినిధి)**పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన చాకలి పుష్పలతకు దివ్యాంగుల వాహనం కొనుగోలు కోసం తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. గ్రామ పర్యటన సందర్భంగా పుష్పలతకు ఇచ్చిన మాట ప్రకారం, ఆమె ఇబ్బందులను గుర్తించి బీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ సహాయాన్ని అందజేశారు. కష్టాల్లో ఉన్న పేదలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తూ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# 56వ డివిజన్ సాయినగర్ కాలనీలో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ సాయినగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలను కాలనీ అధ్యక్షుడు ముత్తి నేని రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ చివరి రోజును పురస్కరించుకొని కాలనీలో పండుగ సందడి నెలకొంది. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి, పాటలు పాడుతూ లయబద్ధంగా ఆడిపాడారు.



దీంతో కాలనీలో పండుగ వాతావరణం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు రాజేశ్వరరావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పండుగను మహిళలు, యువతులు ఉత్సాహంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.
కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు రాజేశ్వరరావు వెల్లడించారు. పండుగ సందర్భంగా మహిళలకు, యువతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు,తంగేళ్లపల్లి సాంబమూర్తి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు లింగయ్య, తిరుపతి, ప్రభాకర్ గౌడ్, కాలనీలోని యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలను ఆలపిస్తూ పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు.
సంప్రదాయబద్ధంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు కాలనీలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నింపాయి.

## దుర్గామాత పూజలో భక్తిభావం
## భక్తులకు అన్నప్రసాద వితరణ

**జోగులాంబ గద్వాల(జోర్దార్ ప్రతినిధి)**శాంతినగర్ లోని శ్రీ సీతారాముల ఆలయంలో దుర్గామాత పూజ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో ఆలయ



ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ప్రొఫెసర్ గాదె సమ్మయ్యకు 'బెస్ట్ సైంటిస్ట్ అవార్డు'

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)** కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్యకు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ రంగంలో విశేష సేవలకుగాను సైంటిఫిక్ లారెల్స్ సంస్థ ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ సైంటిస్ట్ అవార్డును ప్రదానం చేసింది. ఔషధ శాస్త్ర పరిశోధన, ఉన్నత విద్య, పరిశోధకుల మార్గదర్శకత్వం, విద్యా పరిపాలన రంగాల్లో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.

ప్రొఫెసర్ గాదె సమ్మయ్య బి ఫార్మసీ మరియు పీహెచ్డీ డిగ్రీని కాకతీయ యూనివర్సిటీలో పూర్తి చేసి తన యొక్క మాస్టర్ ఆఫ్ ఫార్మసీ బనారస్ యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఫార్మాస్యూటికల్స్‌లో మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విద్యారంగంలోకి ప్రవేశించారు. 2003 మార్చి లో కాకతీయ విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో కాంట్రాక్టు లెక్చరర్‌గా చేరి, తన ప్రతిభ, అంకితభావం, పరిశోధనా నైపుణ్యంతో వివిధ అకాడమిక్ కీలక పదవులను అధిరోహించారు. జనవరి 2024 నుంచి జనవరి 2026



వరకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ డీన్‌గా బాధ్యతలు నిర్వహించి, విద్యా పరిపాలన, పాఠ్యాంశాల అభివృద్ధి, పరిశోధనల ప్రోత్సాహం, సంస్థాగత అభివృద్ధికి విశేష కృషి చేశారు.
తన సుదీర్ఘ విద్యా, పరిశోధనా ప్రస్థానంలో ప్రొపెసర్ సమ్మయ్య మొత్తం 77 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆయన పరిశోధనా ప్రొఫైల్‌లో 6 హెచ్-ఇండెక్స్, 99 సైటేషన్లు నమోదయ్యాయి. అంతేకాకుండా నాలుగు పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహించి, ఔషధ శాస్త్ర రంగంలో పరిశోధనాభివృద్ధికి తన వంతు కృషి చేశారు.
పరిశోధకుల తయారీలోనూ ఆయన విశేష సేవలందించారు. 2007 నుంచి 2025 వరకు మొత్తం 105 ఎం.ఫార్మసీ విద్యార్థుల పరిశోధనా ప్రాజెక్టులకు మార్గదర్శకత్వం వహించారు. 2007 నుంచి 2026 వరకు ఎనిమిది మంది పరిశోధకులు ఆయన మార్గదర్శకత్వంలో పీహెచ్.డీ పూర్తి చేయగా, మరో ఐదుగురు పరిశోధకులు ప్రస్తుతం ఆయన పర్యవేక్షణలో పీహెచ్‌డీ చేస్తున్నారు. యువ పరిశోధకుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, నాణ్యమైన ఔషధ పరిశోధనలను ప్రోత్సహించడం వంటి అంశాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.
విద్యా పరిపాలన రంగంలోనూ ప్రొఫెసర్ సమ్మయ్య విశేష అనుభవాన్ని కలిగి ఉన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్‌గా, యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ మరియు హెడ్‌గా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించారు. డీన్‌గా విద్యా ప్రణాళికల రూపకల్పన, పాఠ్యాంశాల అభివృద్ధి, పరిశోధనలకు ప్రోత్సాహం, విద్యాసంస్థ అభివృద్ధికి కృషి చేశారు .
ఫార్మసీ రంగంలో వృత్తిపరమైన క్లినికల్ ఫార్మసిస్ట్ అనుభవంతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం, విశ్వవిద్యాలయ స్థాయి పరిశోధన, బోధన, విద్యా పరిపాలనలో ఉన్నత స్థాయికి చేరుకోవడం విశేషం. పరిశోధనా ప్రచురణలు, నిధులతో కూడిన ప్రాజెక్టుల నిర్వహణ, పీ.జీ మరియు పీహెచ్.డీ పరిశోధకులకు మార్గదర్శకత్వం, విద్యా సంస్థ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి ఔషధ శాస్త్ర రంగానికి విలువైన సేవగా నిలుస్తోంది. ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ రంగంలో పరిశోధనా ప్రతిభను ప్రోత్సహించడం,
శాస్త్రీయ విజ్ఞానాన్ని విస్తరించడం, భవిష్యత్ పరిశోధకులను తీర్చిదిద్దడం, ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాల్లో ప్రొఫెసర్ గాదె సమ్మయ్య అందించిన సేవలకు ఈ సైంటిఫిక్ లారెల్స్ బెస్ట్ సైంటిస్ట్ అవార్డు తగిన గుర్తింపుగా నిలుస్తోంది.
ఆయనకు ఈ అవార్డు లభించడం కాకతీయ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు గర్వకారణం

## సివిల్ సర్జన్ అదృశ్యం
## పోలీసులు కేసు నమోదు

**హసన్‌పర్తి(జోర్దార్ ప్రతినిధి)**వరంగల్ శాంతినగర్ కాలనీకి చెందిన సివిల్ సర్జన్ డాక్టర్ పున్నం రమేష్ బాబు (44) అదృశ్య మైనట్లు ఆయన భార్య కల్పన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్‌గా, పరకాలలోని సూర్య డయాగ్నోస్టిక్స్‌లో రేడియాలజిస్ట్‌గా పని చేస్తున్న రమేష్ బాబు అక్టోబర్ 17న మధ్యాహ్నం 2 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఈ నెల 16న డయాగ్నోస్టిక్ సెంటర్ వద్ద రుణదాతలతో గొడవ జరిగినట్లు పోలీసులు తెలిపారు. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు.



**ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి**
రమేష్ బాబు ఆచూకీ తెలిసినవారు హసన్‌పర్తి పోలీసులకు సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ కోరారు.

# అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





**హన్మకొండ జోర్దార్ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా గోపాల్ పూర్ అరుణోధయ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరములను వినాయక ప్రాంగణంలో అంగ రంగ వైభవముగా జరుపుకున్నారు .తీరొక్క పూలను పేర్చి "రామ రామ ఉయ్యాలో శ్రీరామ ఉయ్యాలో "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలలో మా మంచి బతుకమ్మ ఉయ్యాలో తదితర పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఈ సంబరాలను చూసి తన్మయత్వం చెందారు .తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని మహిళా సోదరిమణులు ఆనందం వ్యక్తం చేశారు.సుమారు రెండు గంటల పాటు లయబద్ధంగా పాడుతూ ఆడుతూ ఘనంగా జరుపుకున్నారు మలబార్ గోల్డ్ యాజమాన్యం మార్కెటింగ్ మేనేజర్స్ వంశీ,గణేష్‌లు మూడు ఉత్తమ భతుకమ్మలకు బహుమతులు అందచేశారు
ఈ కార్యక్రమంలో
అధ్యక్షులు నల్లూరి మధు ప్రధాన కార్యదర్శి జాటోత్ రతన్ సింగ్,గౌరవ ప్రెసిడెంట్ పోరిక రాజారాం నాయక్,గౌరవ ప్రెసిడెంట్ పంజాల ప్రతాప్,కోదశాధికారి ఉప్పల తిరుపతి రెడ్డి గౌరవ సలహాదారులు తుమ్మ మాధవ రావు ఉపాధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ ఓదెల బీమ్ రాజ్ సాంస్కృతిక కార్యదర్శి శ్రీనివాస్ ముంజం ప్రచార కార్యదర్శి కామిడి సతీష్ రెడ్డి సమన్వయ కార్యదర్శి తాటికొండ శ్రీనివాస్ కాలనీ వాసులు రాము గడ్డం బుచ్చి రెడ్డి అనిల్ కుమార్ రాజేందర్ సింగ్ భూపాల్ రెడ్డి గణేష్ శ్రీపాల్ రెడ్డి దేవేందర్ రావు సతీష్ వాసుదేవ రెడ్డి
రవి తదితరులు పాల్గొన్నారు.కాలనీ కమిటీ భారీ లైట్స్ ఏర్పాటు చేసి డీ జే సౌండ్స్ సమకూర్చారు

## రోడ్డు డివైడర్‌ను ఢీకొని వ్యక్తికి గాయాలు

**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:**మానపాడు స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు నుంచి గద్వాల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సవరన్న (40) రోడ్డు డివైడర్‌ను ఢీకొని కింద పడటంతోగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మానపాడు 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ కల్పన, పైలట్ దేవేంద్ర వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించారు.
అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స నిమిత్తం చేర్పించారు.



## ఆదిలాబాద్ రెండో బెటాలియన్‌లో అక్రమాల ఆరోపణలు

- బదిలీలు డ్యూటీల కేటాయింపుల్లో డబ్బుల వసూళ్లపై ఫిర్యాదు

**ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**ఆదిలాబాద్ జిల్లా యాపల్‌గూడలోని తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ రెండో బెటాలియన్‌లో పలు అక్రమాలు జరుగుతున్నా యంటూ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. బదిలీలు,అటాచ్‌మెంట్‌లు, డ్యూటీల కేటాయింపులు, సెలవులు,పనిష్మెంట్‌ల విషయంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సిబ్బంది పేరిట ఉన్నట్లు చెబుతున్న లేఖలో ఆరోపించినట్లు సమాచారం.
మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో పెట్రోల్, డీజిల్ వినియోగం,వాహనాల నిర్వహణ,నిర్మాణ పనులు, క్యాంటీన్,మెడికల్ కొనుగోళ్లపైనా లేఖలో పలు అభ్యంతరాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సిబ్బంది కోరినట్లు సమాచారం.




ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారుల బృందం బెటాలియన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.అయితే, ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ తెలియాల్సి ఉంది.

## వెలిశాలలో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**టేకుమట్ల/భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకుని మహిళలు ఒకచోట చేరడంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.
సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. బతుకమ్మ పాటలతో గ్రామ పరిసరాలు మార్మోగగా, చిన్నారులు సైతం వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. మహిళల ఆటపాటలు, బతుకమ్మల అందాలతో వెలిశాల గ్రామం పూల పండుగను తలపించింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు తమ కుటుంబాలు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పూజించారు. పూలతో పేర్చిన బతుకమ్మలను అందంగా అలంకరించి తీసుకురావడంతో వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలోని మహిళలంతా కలిసిమెలిసి బతుకమ్మ ఆడుతూ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతను, సంప్రదాయాల పట్ల ఉన్న మమకారాన్ని చాటిచెప్పారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే విజయుడు పరామర్శ

**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:**వడ్డేపల్లి మండలం బొంకూరు--పోతులపాడు గ్రామాల మధ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను ఎమ్మెల్యే విజయుడు ఆదివారం పరామర్శించారు.
వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులకు సూచించారు.
బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలను ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే విజయుడు



తెలిపారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# సమస్యల వలయంలో మోడల్ స్కూల్!

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మోడల్ స్కూళ్లు ప్రస్తుతం ఉద్యోగుల సమస్యలతో సతమతమవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 194 తెలంగాణ మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించడం లేదని మోడల్ స్కూల్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

మోడల్ స్కూళ్లను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో విలీనం చేసి, ఉద్యోగుల జీతాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను సంబంధిత హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా చెల్లించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించడంతో పాటు అర్హులైన కుటుంబాలకు సీపీఎస్ డెత్ గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్, ఇతర టెర్మినల్ బెనిఫిట్స్‌ను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని డిమాండ్ చేస్తున్నాయి.

టీబీటీ, పీజీటీ, ప్రిన్సిపాళ్లకు జూన్ 2013 నుంచి నోషనల్ సర్వీస్ పరిగణనలోకి తీసుకుని సీనియారిటీ, పదోన్నతులు, ఇతర సర్వీస్ ప్రయోజనాలు కల్పించాలని కోరుతున్నారు. మోడల్ స్కూల్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను చెల్లించడంతో పాటు ప్రభుత్వ వాటా సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్‌ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

మోడల్ స్కూల్ ఉద్యోగుల కోసం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని, జీఓ 317 మార్గదర్శకాల ప్రకారం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి అర్హులైన టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపాళ్లకు ప్రమోషన్లు కల్పించాలని కోరుతున్నారు. మోడల్ స్కూళ్లలో జూనియర్ లెక్చరర్ పోస్టులను మంజూరు చేసి అర్హులైన పీజీటీలకు జేఎల్ ప్రమోషన్లు ఇవ్వాలని, హిందీ పీజీటీ పోస్టులను మంజూరు చేసి అర్హులైన హిందీ టీజీటీలకు పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ పోస్టులను కూడా భర్తీ చేయాలని కోరుతున్నారు.

మోడల్ స్కూళ్లలో టీజీటీ, పీజీటీ సైన్స్ ఉపాధ్యాయుల సీనియారిటీ సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ లేదా అబ్జార్బ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గంటల ప్రాతిపదికన పనిచేస్తున్న హెచ్‌బీటీ ఉపాధ్యాయులకు నెలకు రూ.35 వేల పారితోషికం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యలన్నింటిపై ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని మోడల్ స్కూల్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కోరుతోంది. తమ డిమాండ్ల పరిష్కారానికి 15 రోజుల గడువు ఇస్తున్నట్లు ప్రకటించింది.

ఈ గడువులోగా సానుకూల నిర్ణయం రాకపోతే దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేసింది. తొలిదశలో మోడల్ స్కూళ్లలో నల్లబ్యాడ్జీలతో నిరసన, అనంతరం జిల్లా స్థాయిలో అధికారులకు వినతిపత్రాల సమర్పణ, జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఆందోళనలు, రాష్ట్రస్థాయిలో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్, డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపింది.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన మోడల్ స్కూళ్లలోనే ఉద్యోగుల సమస్యలు పేరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించి మోడల్ స్కూళ్లలో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.



రావుల రాజేశం
సీనియర్ జర్నలిస్ట్
హైదరాబాద్

# గంగారంలో బతుకమ్మ తల్లి విగ్రహాన్ని
## ఆవిష్కరించిన ఒడితల ప్రణవ్ బాబు



(వీణవంక, జోర్దార్ ప్రతినిధి):వీణవంక మండలం గంగారం గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆవిష్కరించారు. విగ్రహ దాతలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందన్నారు.

తెలంగాణ ప్రజల జీవన విధానంలో సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగలకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. బతుకమ్మ పండుగ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలవడంతో పాటు ప్రకృతితో మానవ జీవితానికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతుందని అన్నారు. పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

బతుకమ్మ తల్లి విగ్రహ దాతలు మాజీ సర్పంచ్ పుల్లూరి కుమార్,
గుండెపు కోమల్ రెడ్డి, నల్ల రవీందర్ రెడ్డి, పుల్లూరి సంపత్, రామ్ రెడ్డి, రాజిరెడ్డి, నాగేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీను, రామకృష్ణారెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు యాదవ్, కోమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆందోళనకు సిద్ధం
# ప్రభుత్వానికి 15 రోజుల గడువు

- 12 ప్రధాన డిమాండ్లతో ఆదర్శ పాఠశాలల ఐక్య కార్యాచరణ సంఘం వినతి పత్రం - పరిష్కారం లేకుంటే దశలవారీ నిరసనలు

జోర్దార్ ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలోని 194 ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు గత అనేక సంవత్సరాలుగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. సర్వీసు, ఆర్థిక మరియు సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, అనేక ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉన్నాయి.

ఈ నేపథ్యంలో ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సంఘం తెలంగాణ మోడల్ స్కూల్స్ సొసైటీ అదనపు సంచాలకులు మరియు పాఠశాల విద్యా సంచాలకులు గారికి వినతి పత్రం మరియు హెచ్చరిక ను సమర్పించింది.

ఆదర్శ పాఠశాల వ్యవస్థ రాష్ట్ర విద్యారంగంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల సమస్యలను మానవతా దృక్పథంతో, న్యాయబద్ధంగా పరిష్కరించాలని కోరారు.

**సంఘం ప్రధాన డిమాండ్లు 12 ఇవీ:**

**1. పాఠశాల విద్యా శాఖలో విలీనం చేయాలి:**
ఆదర్శ పాఠశాలలను వెంటనే పాఠశాల విద్యా శాఖలో విలీనం చేసి, ఉద్యోగులందరికీ 010 ఖాతా ద్వారా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.

**2. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు మరియు ముగింపు ప్రయోజనాలు:**
మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వెంటనే కారుణ్య నియామకాలు కల్పించాలి. అర్హులైన కుటుంబాలకు మృతి పరిహారం, కుటుంబ పింఛను మరియు ఇతర అన్ని ముగింపు ప్రయోజనాలను ఎలాంటి ఆలస్యం లేకుండా మంజూరు చేసి విడుదల చేయాలి.

**3. శిక్షణ పొందిన పట్టభద్ర ఉపాధ్యాయులకు జూన్ 2013 నుండి కల్పిత సేవ:**
పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు మరియు ప్రధానాచార్యులకు కల్పించిన విధంగా, అర్హులైన శిక్షణ పొందిన పట్టభద్ర ఉపాధ్యాయుల సేవను జూన్ 2013 నుండి పరిగణనలోకి తీసుకొని కల్పిత సేవా ప్రయోజనాలు కల్పించాలి. తద్వారా వారి సీనియారిటీ, పదోన్నతులు మరియు ఇతర సేవా ప్రయోజనాల విషయంలో న్యాయం చేయాలి.

**4. కరవు భత్యం బకాయిలు మరియు అంశదాయ పింఛను జత నిధి:**
ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న కరవు భత్యం బకాయిలను వెంటనే విడుదల చేసి చెల్లించాలి. అదేవిధంగా ఉద్యోగుల తరపున ప్రభుత్వం చెల్లించాల్సిన అంశదాయ పింఛను జత నిధి బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

**5. ఉద్యోగుల ఆరోగ్య పథకం సౌకర్యం కల్పించాలి:**
అర్హులైన ఆదర్శ పాఠశాలల ఉద్యోగులందరికీ ఉద్యోగుల ఆరోగ్య పథకం సౌకర్యాన్ని వెంటనే వర్తింపజేయాలి.

**6. 317 మార్గదర్శకాలను అమలు చేసి పదోన్నతులు కల్పించాలి:**
317 మార్గదర్శకాలను ఆదర్శ పాఠశాల ఉద్యోగులకు సక్రమంగా అమలు చేసి, అర్హులైన ఉపాధ్యాయులకు మరియు ప్రధానాచార్యులకు వారి సీనియారిటీ, అర్హతలకు అనుగుణంగా పదోన్నతి అవకాశాలు కల్పించి, పెండింగ్ పదోన్నతులను వెంటనే పూర్తి చేయాలి.

**7. జూనియర్ అధ్యాపక పోస్టులను ఏర్పాటు చేయాలి:**
ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన జూనియర్ అధ్యాపక పోస్టులను సృష్టించి, అర్హత మరియు సీనియారిటీ కలిగిన పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు జూనియర్ అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలి.

**8. హిందీ పోస్టు గ్రాడ్యుయేట్ పోస్టులను మంజూరు చేయాలి:**
ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన హిందీ పోస్టు గ్రాడ్యుయేట్ పోస్టులను సృష్టించి, అర్హత కలిగిన హిందీ శిక్షణ పొందిన పట్టభద్ర ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి.

**9. ఖాళీ పోస్టులను భర్తీ చేసి, ప్రతి పాఠశాలకు జూనియర్ సహాయక పోస్టు మంజూరు చేయాలి:**
ఆదర్శ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ మరియు ఇతర ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అదేవిధంగా, ప్రతి పాఠశాలలో పెరుగుతున్న పరిపాలన అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమబద్ధ జూనియర్ సహాయక పోస్టును మంజూరు చేసి, నియామకం చేపట్టాలి.

**10. విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుల అదనపు పనిభారాన్ని పరిష్కరించాలి:**
ఆదర్శ పాఠశాలల్లో విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులపై ఉన్న అదనపు పని భారాన్ని సమీక్షించి, విషయాల వారీగా అవసరమైన పోస్టులను మంజూరు చేయడం లేదా తగిన సిబ్బందిని నియమించడం ద్వారా శాశ్వత పరిష్కారం చూపాలి.

**11. బాహ్య సేవా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి:**
ఆదర్శ పాఠశాలల్లో అనేక సంవత్సరాలుగా నిరంతరంగా సేవలందిస్తున్న బాహ్య సేవా ఉద్యోగుల సేవలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా వారిని క్రమబద్ధీకరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

**12. గంటల ప్రాతిపదిక ఉపాధ్యాయులకు కనీస వేతనం 35 వేలు చెల్లించాలి:**
ఆదర్శ పాఠశాలల్లో గంటల ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపాధ్యాయులు నిరంతరం విద్యా సేవలు అందిస్తున్నారు. వారి సేవలను పరిగణనలోకి తీసుకొని, వారికి నెలకు కనీసం 35 వేల రూపాయల వేతనం చెల్లించే విధంగా తగిన ఉత్తర్వులు జారీ చేయాలి.

**15 రోజుల గడువు - దశలవారీ నిరసన కార్యక్రమాలకు హెచ్చరిక:**
పై 12 ప్రధాన సమస్యలు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలుగా ఉన్నందున, వీటిని ఇకపై కూడా నిరవధికంగా పెండింగ్ లో ఉంచడం సాధ్యం కాదు.

కావున, ఈ వినతి పత్రం అందిన తేదీ నుండి 15 రోజుల్లోగా పై సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకొని, పరిష్కారానికి సంబంధించిన ఉత్తర్వులు ప్రారంభించి, సంఘం ప్రతినిధులతో అధికారికంగా చర్చలు నిర్వహించాలని కోరుతున్నారు.
15 రోజుల్లోగా పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోని పక్షంలో, ఎటువంటి అదనపు హెచ్చరిక లేకుండా ప్రజాస్వామ్య, శాంతియుత మరియు చట్టబద్ధమైన పద్ధతిలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ఈ హెచ్చరిక ద్వారా తెలియజేస్తున్నారు.

**దశలవారీ నిరసన కార్యక్రమాలు:**
**దశ-1:** అన్ని ఆదర్శ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన.
**దశ-2:** జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు మరియు అధికారులకు వినతి పత్రాల సమర్పణ.
**దశ-3:** జిల్లా విద్యాధికారి / జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నాలు.
**దశ-4:** రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యా సంచాలకుల కార్యాలయం ఎదుట మహాధర్నా / నిరసన.
**దశ-5:** సమస్యలు పరిష్కారం కాని పక్షంలో రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణను ప్రకటించి, మరింత తీవ్రతరమైన నిరసన కార్యక్రమాలు.

ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, 15 రోజుల్లోగా పరిష్కరించి న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాము.

# సైదాపూర్‌లో ఘనంగా
# సద్దుల బతుకమ్మ వేడుకలు

- బతుకమ్మ పాటలతో మార్మోగిన పల్లెలు

సైదాపూర్,జోర్దార్ ప్రతినిధి: సైదాపూర్ మండలంలోని జాగిరిపల్లి, బీసీ కాలనీలతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మకు పూజలు చేశారు. అనంతరం మహిళలు, యువతులు సంప్రదాయ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. వాయినాలు ఇచ్చిపుచ్చుకున్న అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.



వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గౌరమ్మను ప్రార్థించారు.

# మోడల్ స్కూల్ ఉద్యోగుల
# సమస్యలు పరిష్కరించాలి!

- 12 ప్రధాన డిమాండ్లతో విద్యాశాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రం
- 15 రోజుల్లో స్పందించకుంటే దశలవారీ ఆందోళనలు చేపడతాం.
- మోడల్ స్కూల్ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ హెచ్చరిక

(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)తెలంగాణ మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మోడల్ స్కూల్ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (ఎంఎస్-జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ అండ్ డైరెక్టర్, మోడల్ స్కూల్ అదనపు సంచాలకులకు వినతిపత్రంతో కూడిన ముందస్తు నోటీసును అందజేసింది. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 15 రోజుల గడువు విధించింది.

**12 ప్రధాన డిమాండ్లతో వినతిపత్రం**
మోడల్ స్కూల్ ఉద్యోగులకు సంబంధించిన 010 ఖాతా పద్దు అమలు, సీపీఎస్ కింద ప్రభుత్వ వాటా జమ, కరవు భత్యం బకాయిల చెల్లింపు, శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు గత సేవాకాలాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రయోజనాలు కల్పించడం, 317 జీవోకు సంబంధించిన సమస్యల పరిష్కారం, పదోన్నతులు కల్పించడం వంటి అంశాలను కమిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.

అలాగే జూనియర్ అధ్యాపకులు, హిందీ పీజీటీ పోస్టుల మంజూరు, ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు, ఖాళీ పోస్టుల భర్తీ, పొరుగు సేవల ఉద్యోగుల సమస్యల పరిష్కారం, గంటల ప్రాతిపదికన పనిచేసే ఉపాధ్యాయులకు కనీస వేతనాలు చెల్లించడం తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరింది.

**15 రోజుల్లో స్పందించాలి**
ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం 15 రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని ఎంఎస్-జేఏసీ స్పష్టం చేసింది. నిర్ణీత గడువులోగా సానుకూల స్పందన రాకపోతే దశలవారీగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. తొలుత నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతామని, అనంతరం జిల్లా స్థాయి నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తామని పేర్కొంది. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే రాష్ట్రస్థాయిలో మహాధర్నా చేపడతామని ప్రకటించింది.
ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని, న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని మోడల్ స్కూల్ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# పూల దేవత పాట

రంగురంగుల పూలు
ఒక్క చోటనె వాలు
నింగి చుక్కల జోరు
తళుకు మనెడి తీరు
బతుకునిచ్చెడి గౌరి
బతుకమ్మ గా చేరి
పూల కొలిచే పాట
అక్కచెల్లెల్లంత
పుట్టింటికి బాట
అన్నదమ్ములంత
నిశిరాత్రి పూ వేట
కొత్త చీరెలు మాట
కోర్కెలూరే మూట
పెద్ద సిన్నలు కల్సి
పాటపాడే చోట
గంగా గౌరీ పాట
"లక్ష్మీ"రమ్మను మాట
దేవతల మహిమలను
మదిని తలచూ పాట
బతుకునిమ్మని కోరు
బతిమిలాడే పాట
బతుకు వెతలను గూర్చి కథలనల్లుతూ పాట
ఆకసమునంటిన
పూల ధరలతూట
మారుకాలానికి
మారె పాటల జోరు



డీజె సప్పుడు హోరు
తైతక్కలా చిందు
కై పెక్కు పదనిసలు
మురిపాల సరిగమలు
వాయనపు మధురిమలు
పోయి రమ్మని చెప్పు
గౌరి గంగను జేర్చి
అప్పగింతల పాట
ఇంట రంగుల తోట
సంతసంబుల మూట
సంబురపు సయ్యాట
సద్ది బువ్వల తోటి
మా సద్దుల బతుకమ్మ
మల్ల యాడాదికై
యెదురు చూసే పడతి.........

(సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలతో)

జమ్మి

# దసరా వేళ ఫ్లెక్సీల కలకలం!




- ఫ్లెక్సీల చించివేతపై ఉదయ నందన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం..
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్?

(కరీంనగర్/హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి)దసరా పండుగ వేళ హుజురాబాద్‌లో ఫ్లెక్సీల వ్యవహారం కలకలం రేపుతోంది. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించివేయడం వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై ఉదయ నందన్ రెడ్డి తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. ఫ్లెక్సీల చించివేత వ్యవహారాన్ని ఆయన తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం.పండుగ వేళ చోటుచేసుకున్న ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఫ్లెక్సీల ను ఎవరు చించివేశారు? దీని వెనుక కారణా లేమిటి? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది. ఈ ఘటనపై సంబంధిత వర్గాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# నేడు శ్రీవారి దర్శన టోకెన్లు విడుదల

హైదరాబాద్,:తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) జనవరి నెల కోటా షెడ్యూల్‌ను టీటీడీ ప్రకటించింది. సోమవారం ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్టు పేర్కొన్నది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను 22న ఉదయం 10 గంటలకు, వర్చువల్ సేవలు,
వాటి దర్శన స్లాట్ల కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు, అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక



వ్యాధులున్నవారికి 23న మధ్యాహ్నం 3 గంటలకు, ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు

RNI NO:TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

సోమవారం,
అక్టోబర్ 19 2026



# కౌశిక్‌రెడ్డి.. వివాదాలపై సమాధానం చెప్పాలి!

- వెంకట్‌పై వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదు.. సలీం పాషా ఘాటు వ్యాఖ్యలు
- రాజీనామా చేసి మళ్లీ ప్రజాతీర్పు కోరే ధైర్యముందా?



**(హుజూరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తనపై వస్తున్న వివాదాలపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి సలీం పాషా డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు ఉంటుందని, వ్యక్తిగత దూషణలకు దిగడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. వెంకట్‌పై కౌశిక్‌రెడ్డి అనుచరులు చేస్తున్న విమర్శల విషయంలోనూ సంయమనం పాటించాలని సూచించారు.

**వివాదాలపై స్పష్టత ఇవ్వాలి**

మహిళా గవర్నర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారనే వివాదం, దళిత ఎమ్మెల్యేను అసెంబ్లీ సాక్షిగా చంపేస్తానని బెదిరించారనే ఆరోపణలు, మైనారిటీ ఐపీఎస్ అధికారిపై కులం, మతం ప్రస్తావిస్తూ అవమానకరంగా మాట్లాడారనే వివాదంతో పాటు కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారనే ఆరోపణలపై కౌశిక్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని సలీం పాషా డిమాండ్ చేశారు. ఈ అంశాలపై తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు.

**విమర్శలకు హద్దులు ఉండాలి**

వెంకట్‌ను విమర్శించే ముందు ఆయన స్థాయిని, రాజకీయ నేపథ్యాన్ని గుర్తించాలని సలీం పాషా సూచించారు. రాజకీయంగా విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమని, అయితే వ్యక్తిగత దూషణలకు దిగడం తగదని పేర్కొన్నారు. విమర్శలకు సమాధానం విమర్శలతోనే ఇవ్వాలి తప్ప, వ్యక్తిగత వ్యాఖ్యలతో కాదన్నారు. కౌశిక్‌రెడ్డి అనుచరులు హద్దులు దాటి మాట్లాడుతున్నట్లయితే వారిని నియంత్రించాల్సిన బాధ్యత నాయకుడిగా ఆయనపైనే ఉందని వ్యాఖ్యానించారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుంచుకోవాలి**

ప్రజలు నాయకులకు అధికారం కట్టబెట్టేది ప్రజాసేవ కోసమే తప్ప, బెదిరింపులు, వ్యక్తిగత దూషణల రాజకీయాల కోసం కాదని సలీం పాషా అన్నారు. హుజూరాబాద్ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. తనపై వస్తున్న విమర్శలు, వివాదాలపై కౌశిక్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని, ప్రజల విశ్వాసంపై అంత నమ్మకం ఉంటే రాజీనామా చేసి మళ్లీ ప్రజాతీర్పు కోరే సవాల్‌ను స్వీకరించగలరా అని ప్రశ్నించారు.
వెంకట్‌పై విమర్శలు చేయాలనుకుంటే ఆధారాలతో మాట్లాడాలని, వ్యక్తిగత దూషణలకు దిగితే ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా సమాధానం చెబుతామని సలీం పాషా స్పష్టం చేశారు. రాజకీయ పోరాటంలో విమర్శలకు స్థానం ఉన్నప్పటికీ, భాషలో సంస్కారం, ప్రవర్తనలో బాధ్యత తప్పనిసరిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో

## పలు మండలాల్లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్




**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో దైవంగా పూజించి,ప్రకృతి ఒడిలోకి అదే పూలను చేర్చి,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టిన పండుగ బతుకమ్మ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు..సద్దుల బతుకమ్మ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో నీ ఐదు మండలాలలో పలు బతుకమ్మ సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రతుకునుచ్చే బతుకమ్మ చల్లంగా రాష్ట్రాన్ని,హుజురాబాద్ నియోజకవర్గాన్ని దీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జమ్మికుంట వేణు వంక, ఇల్లంతకుంట, హుజురాబాద్, కమలాపూర్ జమ్మికుంట హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్స్ రోంటాల సుహాసిని మనోజ్ రావు కౌన్సిలర్లు ,
కోఆప్షన్ సభ్యులు పట్టణ,మండల నాయకులు సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గించడంలో గుర్రపు స్వారీ ఎంతో మేలు

# అధ్యయనంలో వెల్లడి



అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి.
ఆటిజంతోపాటు ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లల్లో గుర్రపు స్వారీ, గుర్రాలకు సంబంధించిన ప్రత్యేక కార్యకలాపాలు హైపర్‌యాక్టివిటీని తగ్గించడంలో, భావోద్వేగాలను నియంత్రించడంలో, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడంలో సహాయపడతాయని పరిశోధకులు గుర్తించారు. కొంతమంది ఆటిజం పిల్లల్లో అధిక చురుకుదనం, చిరాకు, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం వంటి అంశాలు సవాలుగా మారుతుంటాయి. సాధారణ చికిత్సలు అందరికీ ఒకే విధంగా పనిచేయకపోవడంతో, ప్రత్యామ్నాయ సహాయక విధానాలపై పరిశోధకులు దృష్టి సారిస్తున్నారు. అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ మద్దతుతో నిర్వహించిన ఈ అధ్యయనం పీడియాట్రిక్స్ వైద్య జర్నల్‌లో ప్రచురితమైంది.

**గుర్రపు స్వారీ చేసిన పిల్లలకు ప్రయోజనం..**

యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు చేపట్టిన ఈ పరిశోధనలో, చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేసిన ఆటిజం పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ గణనీయంగా మెరుగుపడినట్లు వెల్లడైంది. అలాగే గుర్రపు స్వారీ చేయకపోయినా, గుర్రాలతో నేరుగా సంబంధం లేకపోయినా, గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న పిల్లల్లోనూ కొన్ని సానుకూల మార్పులు కనిపించాయి. ఆటిజంతో పాటు మరో మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పిల్లలను పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇందుకోసం పిల్లలను మూడు బృందాలుగా విభజించారు. మొదటి బృందంలోని పిల్లలకు చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేయించారు. రెండో బృందంలోని పిల్లలను గుర్రాల శిక్షణ కేంద్రానికి తీసుకెళ్లి, గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొనేలా చేశారు.
అయితే వీరికి గుర్రపు స్వారీ చేయించలేదు. గుర్రాలతో నేరుగా మమేకమయ్యే అవకాశమూ కల్పించలేదు. మూడో బృందంలోని పిల్లలను నిరీక్షణ జాబితాలో ఉంచి, అధ్యయన కాలంలో ఈ రెండు విధానాల్లోనూ పాల్గొననివ్వలేదు.

**ఫలితాలు ఎలా వచ్చాయి..**

గుర్రపు స్వారీ చేసిన పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గుదల మిగతా రెండు బృందాలతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా కనిపించింది. అయితే ప్రయోజనాలు గుర్రపు స్వారీ చేసిన పిల్లలకే పరిమితం కాలేదు.
గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న రెండు బృందాల పిల్లల్లోనూ, నిరీక్షణ జాబితాలో ఉన్న పిల్లలతో పోలిస్తే చిరాకు తగ్గడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, సామాజికంగా మెలగడం వంటి అంశాల్లో మెరుగుదల కనిపించింది. గుర్రపు స్వారీతోపాటు, గుర్రాలకు సంబంధించిన క్రమబద్ధమైన కార్యకలాపాలు కూడా పిల్లలకు ప్రయోజనం కలిగిస్తాయని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. పిల్లలు, గుర్రాల మధ్య పరస్పర చర్యలు వారి ప్రవర్తన, భావోద్వేగ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం కల్పిస్తాయని పరిశోధకులు భావిస్తున్నారు.
సాధారణ వైద్య చికిత్సా వాతావరణానికి భిన్నంగా ఉండే ఈ అనుభవం పిల్లలపై సానుకూల ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు.

**గుర్రాలు, పిల్లల మధ్య బంధం..**

యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్‌లో మనోరోగ శాస్త్ర విభాగం ప్రొఫెసర్‌గా, చిల్డ్రన్స్ హాస్పిటల్ కొలరాడోలో లైసెన్స్ పొందిన క్లినికల్ సైకాలజిస్ట్‌గా పనిచేస్తున్న రాబిన్ గాబ్రియెల్స్ మాట్లాడుతూ, గుర్రాలు పిల్లలను సహజంగా అంగీకరిస్తాయని, వారి శరీర భాషకు స్పందిస్తాయని వివరించారు.
గుర్రాలతో మమేకమయ్యే సమయంలో పిల్లలు తమ శరీర భాషపై శ్రద్ధ పెట్టడం, మరో జీవి స్పందనలను అర్థం చేసుకోవడం, సంభాషణ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం వంటి అంశాలను అభ్యసిస్తారు.
గుర్రపు స్వారీ చేయాలంటే గుర్రంపై దృష్టి పెట్టడం, సూచనలను పాటించడం, శరీర కదలికలను సమన్వయం చేసుకోవడం అవసరం. ఇవి ఏకాగ్రత, శారీరక నియంత్రణ, ప్రవర్తనా నియంత్రణకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాయి. అయితే ఈ ప్రయోజనాలకు కారణమవుతున్న నిర్దిష్ట అంశాలేమిటో తెలుసుకోవడానికి మరింత పరిశోధన అవసరమని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు.

**ప్రయోజనాల కోసం గుర్రపు స్వారీ తప్పనిసరా?**

ఈ అధ్యయనంలో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, గుర్రపు స్వారీ చేయకపోయినా కొన్ని ప్రయోజనాలు కనిపించడం. గుర్రపు స్వారీ చేయని బృందంలోని పిల్లలు కూడా గుర్రాల శిక్షణ కేంద్రంలో వివిధ కార్యకలాపాల్లో పాల్గొన్నారు.
ఇందులో గుర్రాల గురించి తెలుసుకోవడం, నిజమైన గుర్రం పరిమాణంలో తయారు చేసిన బొమ్మ గుర్రాన్ని ఉపయోగించడం వంటి కార్యక్రమాలు ఉన్నాయి.
జంతువుల దగ్గర ఉండడానికి ఇష్టపడని పిల్లలకు, శారీరకంగా గుర్రపు స్వారీకి ఇంకా సిద్ధంగా లేని వారికి లేదా భద్రతాపరమైన కారణాలతో స్వారీ చేయలేని వారికి ఈ విధానం ఉపయోగపడే అవకాశం ఉంటుంది. గుర్రాల సమీపంలో ఉండడం వల్ల పిల్లలు సాధారణ వైద్య చికిత్సా వాతావరణానికి భిన్నమైన పరిసరాల్లో సంభాషణ, భావోద్వేగ నియంత్రణ వంటి నైపుణ్యాలను అభ్యసించవచ్చని గాబ్రియెల్స్ పేర్కొన్నారు. ప్రతి చిన్నారి అవసరాలు, సౌకర్యానికి అనుగుణంగా గుర్రాలతో కూడిన చికిత్సా కార్యక్రమాలను రూపొందించే అవకాశాన్ని ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.

**గత పరిశోధన ఫలితాలను మరోసారి పరీక్షించిన శాస్త్రవేత్తలు..**

గతంలో తమ పరిశోధనల్లో గుర్తించిన ప్రయోజనాలు మరో ప్రాంతంలోనూ కనిపిస్తాయా అనే అంశాన్ని పరీక్షించడం ఈ తాజా అధ్యయనం లక్ష్యాల్లో ఒకటి. గత పరిశోధనల్లో ఎనిమిది నుంచి పది వారాల పాటు చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేయడం ఆటిజం పిల్లలకు ప్రయోజనకరంగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు.
అయితే తాజా అధ్యయనాన్ని కొలరాడోలోని హార్ట్స్ అండ్ హార్సెస్ కేంద్రంలో కాకుండా, అమెరికాలోని మైనే రాష్ట్రం విండ్‌హామ్ సమీపంలో ఉన్న రైడింగ్ టు ది టాప్ అనే చికిత్సా గుర్రపు స్వారీ కేంద్రంలో నిర్వహించారు. అలాగే ఈసారి వేరే పిల్లలు, శిక్షకులు, గుర్రాలను ఉపయోగించారు. భిన్నమైన వాతావరణంలోనూ ముఖ్యంగా గుర్రపు స్వారీ చేసిన పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గుదల కనిపించడం, ఈ విధానంపై మరింత పరిశోధన చేయాల్సిన అవసరాన్ని బలపరుస్తోంది.

ఆటిజం ఉన్న పిల్లల్లో, ముఖ్యంగా హైపర్‌యాక్టివిటీ సమస్యను ఎదుర్కొంటున్న వారిలో, చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ ఒక ఆశాజనకమైన అదనపు విధానంగా కనిపిస్తోంది. గుర్రపు స్వారీ చేసిన పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గుదల ఎక్కువగా కనిపించగా, గుర్రపు స్వారీ చేసిన, చేయని రెండు బృందాల్లోనూ చిరాకు తగ్గడం, భావోద్వేగ నియంత్రణ, సామాజిక నైపుణ్యాల్లో మెరుగుదల కనిపించింది. అయితే తుది నిర్ధారణలకు రావడానికి మరింత పరిశోధన అవసరం. ఇటువంటి చికిత్సా కార్యక్రమాల్లో పిల్లలను చేర్చే ముందు తల్లిదండ్రులు వైద్య నిపుణులతో చర్చించి, చిన్నారి వ్యక్తిగత అవసరాలు, భద్రత, ఆసక్తులను పరిగణనలోకి తీసుకోవాలి.

# కుటుంబ సమేతంగా సద్దుల బతుకమ్మ

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:**హుజూరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన సతీమణి శాలిని రెడ్డి, కుమార్తె శ్రీనికా రెడ్డితో కలిసి పాల్గొన్నారు. కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంతో పాటు హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలు, వీణవంక మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు.
ఈ సందర్భంగా మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, మహిళలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు.

# రేవంత్ సర్కార్ జాబ్ రాకెట్!

- జర్మనీలో ఉద్యోగాలని నిరుద్యోగులకు ఆశలు
- ఒకొకరి నుంచి రూ.4.5 లక్షల వసూలు
- రెండేండ్లు గడిచినా ఇంకా దక్కని కొలువులు
- వసూలు చేసిన ప్రతి పైసా తిరిగి ఇవ్వాలి
- శ్వేతపత్రం ఇవ్వాలి : హరీశ్‌రావు డిమాండ్

**హైదరాబాద్:**జర్మనీ ఉద్యోగాల పేరిట రేవంత్ ప్రభుత్వం తెలంగాణ నిరుద్యోగులను దారుణంగా మోసగించిందని, ప్రభుత్వరంగ సంస్థ టామ్‌కామ్‌ను తన దోపిడీకి రాకెట్‌గా మార్చేసిందని బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్రంలోని 15 జిల్లాలకు చెందిన 70 నుంచి 75 మంది యువకుల నుంచి ఉద్యోగాలతో పాటు పరీక్షలు, బీమా, వీసా ఖర్చులు కలిపి ఒకొకరి నుంచి రూ.4.5 లక్షల చొప్పున వసూలు చేసినట్టు ఆదివారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. రెండేండ్లు గడిచినా నిరుద్యోగ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పించలేదని తెలిపారు. తమకు జరిగిన అన్యాయంపై తాజాగా మీడియా ముందుకొచ్చిన 24 మంది అభ్యర్థుల్లో ఒకరికి కూడా కనీసం ఏ ఒక జర్మన్ దేశ సంస్థ కూడా ఇంటర్వ్యూలు నిర్వహించలేదని తెలిపారు.
ఈ విషయంలో నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నమ్మించి గొంతుకోసిందని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నమ్మి పేద కుటుంబాలు తెచ్చిన అప్పులకు నేటికీ వడ్డీలు చెల్లిస్తూ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట జర్మన్ భాష బీ-1 లెవెల్ పూర్తి చేయాలని చెప్పిన అధికారులు, తీరా అది ఉత్తీర్ణత సాధించాక బీ-2 పరీక్ష కూడా రాయాలంటూ నిబంధనలు మార్చి కాలయాపన చేశారని దుయ్యబట్టారు. మరోవైపు, 9 మంది యువకులు 'జర్మనీ వెళ్లడానికి సర్వం సిద్ధం' అంటూ స్వయంగా ప్రభుత్వ ప్రచారం ప్రకటనలు వెలువరించినా, వాస్తవానికి వారిలో ఒకరిని కూడా ఇప్పటికీ విదేశాలకు పంపలేదని చెప్పారు.

**మళ్లీ కొత్త బ్యాచ్ ప్రారంభం**

బాధిత 70 కుటుంబాలు రెండేండ్లుగా దికుతోచని స్థితిలో న్యాయంకోసం వేచి చూస్తున్నారని, వారి సమస్యలను గాలికొదిలి గత జూన్ నెలలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మళ్లీ విదేశీ ఉద్యోగాల పేరిట కొత్త బ్యాచ్‌ను ప్రారంభించి అబద్ధపు హామీలు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ వ్యవహారంలో న్యాయపరమైన వివాదం వస్తే బాధితులు వెయ్యి కి లోమీటర్ల దూరంలో ఉన్న లక్నో కోర్టు పరిధిలోనే తేల్చుకోవాలంటూ అగ్రిమెంట్లపై బలవంతంగా సంతకాలు చేయించుకోవడం పెద్ద కుట్ర దాగి ఉన్నదని చెప్పారు.

**నిరుద్యోగుల పక్షాన పోరాటం**

జర్మనీ ఉద్యోగాల పేరిట జరిగిన భారీ కుంభకోణంపై బాధిత నిరుద్యోగుల పక్షాన బీఆర్‌ఎస్ పోరాడుతుందని హరీశ్‌రావు స్పష్టంచేశారు. టామ్‌కామ్, ఫెయిర్‌స్ట్రీట్ ఇండియా సంస్థలు నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన ప్రతి పైసానూ వెంటనే వెనకి చెల్లించాలని, గడిచిన రెండేండ్ల సమయం వసూలు చేసిన ఫీజులు చెల్లించాలని.

# కీసర మాజీ సీఐ గుట్టు లాగుతున్న ఏసీబీ - అక్రమాస్తుల విలువ రూ.20 కోట్లకు పైగానే!



**హైదరాబాద్** స్టేషన్ బెయిల్ ఇప్పించేందుకు రూ. 5 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడిన మాజీ కీసర ఇన్‌స్పెక్టర్ అరకపల్లి ఆంజనేయులు, భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు తేలింది. ఇళ్లు, భూమి, బంగారం మొత్తం విలువ రూ. 2.28 కోట్లు. మార్కెట్ విలువ ప్రకారం దీని విలువ రూ. 20 కోట్లకు పైగా ఉడవచ్చని సమాచారం. ఎల్బీనగర్ పరిసరాల్లోనే 540 చదరపు గజాల భూమి ఉంది. ఇవన్నీ అక్రమ ఆదాయంతో కొనుగోలు చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించి, అతనిపై అక్రమాస్తుల కేసు నమోదు చేశారు. ఆంజనేయులు, అతని బంధువులు, బినామీలు నివసిస్తున్న నాలుగు ప్రాంతాల్లో శనివారం అధికారులు తనిఖీలు నిర్వహించగా, భారీ మొత్తంలో ఆస్తులు లభ్యమయ్యాయి. సెప్టెంబర్ 17న ఏసీబీ అధికారులు ఆంజనేయులును అరెస్టు చేసి జైలుకు పంపారు. సరిగ్గా నెల రోజుల తర్వాత ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేయడం గమనార్హం. ఈ విషయమై ఏసీబీ ఒక ప్రకటన విడుదల చేసింది.భారీగా వ్యవసాయ భూములు గుర్తింపుహైదరాబాద్‌లోని లింగోజిగూడ, సరూర్‌నగర్‌లో రూ. 30 లక్షల విలువైన 150 చదరపు గజాల విస్తీర్ణంలో రెండు ప్లాట్లు, మన్సూరాబాద్‌లో రూ. 40 లక్షల విలువైన 240 చ. గజాల పాత ఇల్లు ఉంది. నల్గొండ జిల్లాలోని పేరూరులో రూ. 50 లక్షల విలువైన ఇల్లు, మిర్యాలగూడ, హాలియాలలో రూ.80 లక్షల విలువైన రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు.హాలియా, మిర్యాలగూడలో మరికొన్ని వ్యవసాయ భూములను ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది. వాటి పై దర్యాప్తు చేస్తోంది. ఇది కాకుండా ఆంజనేయులు నివాసాల్లో తనిఖీలు నిర్వహించగా రూ. 7 లక్షల నగదు, 60 తులాల బంగారం, రూ. 6.5 లక్షల విలువైన కారు, రూ. 10 లక్షల విలనిర్వహించగా రూ. 7 లక్షల నగదు, 60 ౨వైన వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు లభ్యమయ్యాయి. కొన్ని ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల సమయంలో స్వాధీనం చేసుకున్న మరికొన్ని ఆస్తులపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడి నుంచి రూ.10 లక్షల డిమాండ్ఆగస్టు 31న, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీలో అక్రమంగా తరలిస్తున్న 650 బస్తాల రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సయ్యద్ ఇర్షాద్‌ను అరెస్టు చేసి కీసర పోలీసులకు అప్పగించగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఆ సమయంలో కీసర ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఆంజనేయులు, నిందితుడిని అరెస్టు చేయకుండా నోటీసు జారీ చేయడానికి రూ. 10 లక్షల లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ. 5 లక్షలకు ఒప్పందం కుదిరింది. ఆంజనేయులు ఆదేశాల మేరకు బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా ఎస్?ఐ జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆంజనేయులు ఆదేశాల మేరకే ఎస్ఐ లంచం తీసుకుంటున్నట్లు చెప్పడంతో వీరిద్దరినీ అరెస్టు చేశారు.

# రికార్డ్ మోతలు.. బతుకమ్మ పాటలు



**హైదరాబాద్ :**అందరి పండుగ బతుకమ్మ. ఆ తల్లిని కొలిచే పాటల్లో జానపదం పల్లవిస్తుంది. ప్రజల కష్టసుఖాలు ప్రస్తావన లేకుండా బతుకమ్మ పాట ఉండదు. తరతరాలుగా వస్తున్న ఇలాంటి పాటలకు తోడుగా ఏటా కొంగొత్తబతుకమ్మ పాటలు సృష్టిస్తున్నారు సృజనశీలురు. బతుకమ్మ సందర్భంగా అద్భుతమైన పాటలు అల్లి, అత్యద్భుతంగా చిత్రించి యూట్యూబ్ వేదికగా విడుదల చేస్తున్నారు. ఈ ఏడాది ఇదే ఒరవడి కొనసాగింది.కొత్త కొత్త బతుకమ్మ పాటలతో తెలంగాణ నేల ఉప్పొంగుతున్నది. మన సద్దుల పాటలు యూట్యూబ్‌లో రికార్డ్ వ్యూస్ కొల్లగొడుతున్నాయి. ఆ పాటలకు చప్పట్లు కలుపుతూ అవని మురిసేలా మన ఆడపిల్లలుబతుకమ్మ ఆడుకుంటున్నారు. పల్లె, పట్నంలో మార్మోగుతున్న ఆ పాటల్లో కొన్ని ఇవి..బతుకమ్మ పండుగంటేనే ప్రకృతిని కొలిచి మొక్కడం. ఊరు ఊరంతా సందడి, గునుగు, తంగేడు పూలన్నీ ఇంటికి చేరే ఆ తీరు... ఒక్క తెలంగాణలోనే సాధ్యం. 'ఆ కోలలీకోలలే గౌరమ్మ దేవసారీ కోలలే' అంటూ కమల్ ఎస్లావత్ రాసిన పాట సంచలనమైంది. మధుప్రియ గాత్రంలో మధురంగా సాగిపోయింది. పండుగొస్తే కొత్తదుస్తుల సందడి, గల్లిగల్లీలో బతుకమ్మ ఆట పాటలు ఇలా తీరొక్క పూల బతుకమ్మను గొప్పగా కొలుచుకుంటామని ఈ పాట చాటి చెబుతున్నది. ఇక ఈ ఏడాది మధుప్రియ పాడిన మరో బతుకమ్మ పాట 'పాటలేమని పాడమే బతుకమ్మ, ఆటలెట్లనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర, బతుకమ్మ పండుగకు ఆయన ఇచ్చిన అధికారిక గుర్తింపును గుర్తు చేస్తూ కాంగ్రెస్ పాలనలో సంభవించిన కరువును మన కండ్లకు కట్టి పాడింది. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ వైభవాన్ని చాటిందీ పాట. కాంగ్రెస్ పాలనలో మన రాష్ట్రం, మన పండుగ ఎలా ఆగమైపోతున్నయో కండ్లకు కట్టింది. ఈ పాట ఇప్పటికే 165కే వ్యూస్‌కు చేరడం విశేషం.

# హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. చిన్నారులకు తీవ్ర గాయాలు




**హైదరాబాద్, అక్టోబరు 18 :**
హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆటోనగర్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ హైకోర్టు కాలనీ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. హయత్‌నగర్ రంగనాయకుల గుట్టకు చెందిన వంశీ, వాణి దంపతులు ఇద్దరు పిల్లలతో బైకుపై ఎల్బీనగర్ వైపు ప్రయాణిస్తుండగా ఓ కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి ఇద్దరు చిన్నారులు గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడ్డారు.ఈ ఘటనలో చిన్నారులు మాన్విశ్ (2), యుగ్విశ్ (ఏడాదిన్నర)కు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారుల తలకు గాయాలు, చెవుల నుంచి రక్తస్రావం అయినట్లు తెలుస్తోంది. బీటెక్ విద్యార్థి నితిన్ కారు నడుపుతున్నట్లు సమాచారం. కారులో నితిన్‌తో పాటు మరో ఇద్దరు స్నేహితులు ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందగానే ఘటనాస్థలికి వనస్థలిపురం పోలీసులు చేరుకున్నారు. ఈ ప్రమాదంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై అధికారిక వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇంద్రకీలాద్రి అమ్మవారికి స్వర్ణ కమలాలను సమర్పించిన మార్గదర్శి చిట్‌ఫండ్స్

**హైదరాబాద్ :** : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో అత్యంత పవిత్రమైన, మహిమాన్వితమైన దుర్గాష్టమి పర్వదినాన విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. శక్తి క్షేత్రంలో జగన్మాత పూజ కోసం మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ స్వర్ణ కమలాలను కానుకగా సమర్పించింది. ఉదయం ఇంద్రకీలాద్రికి వచ్చిన మార్గదర్శి చిట్‌ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్‌సిటీ మేనేజింగ్ డైరెక్టర్ విజయేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గమ్మ దివ్య మంగళ స్వరూపాన్ని కనులారా వీక్షించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.బంగారు కమలాల సమర్పణఅనంతరం అమ్మవారి అలంకరణ కోసం తెచ్చిన రెండు స్వర్ణ పుష్పాలను కనకదుర్గమ్మ మూలవిరాట్ సన్నిధిలో ఉంచారు. ఆ తర్వాత ఆశీర్వచన మండపంలో ఆలయ ఈవో శీనా నాయక్‌కు రసీదు సహా పసిడి పుష్పాలను అందజేశారు. అమ్మవారి అలంకరణకు అదనపు శోభను చేకూర్చేలా నిష్ణాతులైన స్వర్ణకారులు అత్యంత నైపుణ్యంతో 22 క్యారెట్ల మేలిమి బంగారంతో ఈ పుష్పాలను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ రెండు స్వర్ణ కమలాల బరువు 280.25 గ్రాములుగా



ఉంది. నవరాత్రి పర్వదినాన ఆ జగన్మాతకు ఈ స్వర్ణ కమలాలు కానుకగా సమర్పించి మొక్కు చెల్లించుకున్నట్లు మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజాకిరణ్ తెలిపారు."అమ్మవారి అలంకరణకు మరింత శోభ చేకూర్చేలా 22 క్యారెట్ల బంగారంతో రెండు స్వర్ణ కమలాలను నిష్ణాతులైన స్వర్ణకారులతో ప్రత్యేకంగా చేయించాం. వీటి మొత్తం బరువు 280.25 గ్రాములు. నవరాత్రి పర్వదినాన జగన్మాతకు ఈ స్వర్ణ కమలాలను సమర్పించి మా మొక్కు చెల్లించుకున్నాం." - సీహెచ్ శైలజా కిరణ్, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీఅమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలిప్రముఖ ఆర్థిక సంస్థ మార్గదర్శి చిట్‌ఫండ్స్ విజయవాడ కనకదుర్గమ్మకు అత్యంత భక్తి ప్రపత్తులతో దివ్యమైన పసిడి పుష్పాలను కానుకగా సమర్పించిందని ఆలయ ఈవో శీనా నాయక్ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆ సంస్థపై ఉండాలని ఈవో ఆకగ్రాములు. నవరాత్రి పర్వదినాన జగన్మాతకు ఈ స్వర్ణ కమలాలను సమర్పించి మా మొక్కు చెల్లించుకున్నాం." - సీహెచ్ శైలజా కిరణ్, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీఅమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలిప్రముఖ ఆర్థిక సంస్థ మార్గదర్శి చిట్‌ఫండ్స్ విజయవాడ కనకదుర్గమ్మకు అత్యంత భక్తి ప్రపత్తులతో దివ్యమైన పసిడి పుష్పాలను కానుకగా ాంక్షించారు.శ్రీ దుర్గాదేవిగా దుర్గమ్మ దర్శనంఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఎనిమిదో రోజు వైభవంగా సాగుతున్నాయి. నేడుగ్రాములు. నవరాత్రి పర్వదినాన జగన్మాతకు ఈ స్వర్ణ కమలాలను సమర్పించి మా మొక్కు చెల్లించుకున్నాం." - సీహెచ్ శైలజా కిరణ్, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీఅమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలిప్రముఖ ఆర్థిక సంస్థ మార్గదర్శి చిట్‌ఫండ్స్ విజయవాడ కనకదుర్గమ్మకు అత్యంత భక్తి ప్రపత్తులతో దివ్యమైన పసిడి పుష్పాలను కానుకగా శ్రీ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

# లాభాలు దేవుడెరుగు, నష్టాలే ఎక్కువయ్యాయ్! - ఆర్నెల్లలో హైదరాబాద్ మెట్రోకు రూ.405 కోట్ల నష్టం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు నష్టాల పరంపర కొనసాగుతోంది. ఎల్ అండ్ టీ నుంచి మొదటి దశ మెట్రో ప్రాజెక్టును తన ఆధీనంలోకి తీసుకొని లాభాల బాట పట్టించాలని సర్కారు భావించినా, ఈ స్వాధీన ప్రక్రియలో కొన్ని నెలలుగా ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. దీంతో లాభాల సంగతి అటుంచితే నష్టాలు మరింత పెరిగాయి. సెప్టెంబర్ 30తో ముగిసిన ప్రస్తుత ఆర్థిక ఏడాది అర్ధ వార్షిక ఫలితాల్లో ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రూ.405.86 కోట్ల నష్టాన్ని మూటగట్టుకున్నట్లు చూపించారు. అయితే గత ఆర్థిక సంవత్సరంలోని ఇదే ఆరు నెలల కాలానికి సంబంధించి రూ.380.46 కోట్లు మాత్రమే నష్టం వాటిల్లడం గమనార్హం.ఖర్చు ఎక్కువ - లాభాలు తక్కువప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల కాలంలో మెట్రో ఆపరేషన్స్, ఇతరత్రా ద్వారా సమకూరిన ఆదాయం రూ.524.78 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో వచ్చిన రూ.497.54 కోట్లతో పోలిస్తే కొంత మేర పెరిగింది. ఈ ఆరు నెలల కాలంలో మెట్రో నిర్వహణ వ్యయాలు, ఉద్యోగుల జీతభత్యాలు, నిర్మాణ, పరిపాలనా ఖర్చులు, రుణాలపై వడ్డీ చెల్లింపులు, తరుగు, తదితర మొత్తం ఖర్చులు రూ.930.64 కోట్లు కాగా, గత సంవత్సరం ఇదే కాలంలో ఈ మొత్తం వ్యయం రూ.878 కోట్లుగా నమోదైంది.సగటున రోజుకు రూ.2.85 కోట్లు వడ్డీలుమెట్రో ప్రాజెక్టు నష్టాలకు ప్రధాన కారణం రుణాలపై



చెల్లిస్తున్న భారీ వడ్డీల భారమే. ఈ ఆరు నెలల కాలంలోనే కేవలం వడ్డీ ఖర్చులే రూ.522.61 కోట్లుగా ఉన్నాయి. వాస్తవానికి వస్తున్న ఆదాయం వడ్డీ చెల్లింపులకే సరిపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫలితాల ఆధారంగా ఈ అప్పులపై రోజుకు సుమారు రూ.2.85 కోట్ల వడ్డీల భారం పడిఒది. ఇక మెట్రో ఆపరేషన్ ఖర్చులకు ఈ ఆరు నెలల్లో రూ. 222.88 కోట్లు కావాల్సి వచ్చింది. తక్కువ వడ్డీకి రుణాలిచ్చే బ్యాంకుల కోసం అన్వేషణమెట్రోరైలు మొదటి దశ ప్రాజెక్టు కోసం తీసుకున్న రుణాలపై సగటున 7 నుంచి 8 శాతం వడ్డీని ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో చెల్లిస్తోంది. మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే క్రమంలో ఈ లోన్లను రీ షెడ్యూల్ చేస్తుంది. వడ్డీ రేటును సగానికి సగం తగ్గించుకోగలిగితేనే మెట్రోను లాభాల బాట పట్టించొచ్చని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకోసం రీ షెడ్యూల్ చేసే ఇందుకోసం రీ షెడ్యూల్ చేసే రుణాలపై 3.5 నుంచి 4 శాతం వడ్డీ రేటుతోనే అందించే బ్యాంకుల కోసం వెతకాలని ప్రభుత్వం ఎస్‌బీఐ క్యాప్స్ సంస్థకు బాధ్యత అప్పగించింది.

# మాజీ డీజీపీ భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి.. పోలీసుల అదుపులో నలుగురు నిందితులు




**హైదరాబాద్, అక్టోబరు 18 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో నలుగురు నేపాలీ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లో పనిచేసే నేపాలీ పనిమనిషి కల్పనతో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్‌లోని తన ఇంట్లో నేపాలీ పనిమనిషి చేతిలో ఈ ఏడాది మే 8 తేదీన జూబ్లీహిల్స్ ప్రశాంత్‌నగర్‌లో తనూజ హత్యకు గురైన విషయం తెలిసిందే. గత ఆరు నెలలుగా నేపాలీ గ్యాంగ్ కోసం తెలంగాణ స్పెషల్ టీం పోలీసులు వెతుకుతున్నారు. మరో ముగ్గురు దుండగుల కోసం నేపాల్‌లో స్పెషల్ టీం పోలీసులు గాలిస్తున్నారు. తనుజా హత్య అనంతరం బంగారు ఆభరణాలతో నేపాలీ పనిమనిషి కల్పన గ్యాంగ్ ఉడాయించిందని పోలీసులు తెలిపారు.

# పత్తి ధర పైపైకి..కేసముద్రంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.9,111



**కేసముద్రం(మహబుబాబాద్):**
పత్తి సీజన్ ఆరంభంలోనే ధరలు ఎగబాకుతున్నాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో సోమవారం పత్తి గరిష్ఠంగా క్వింటాకు రూ.9111 ధర నమోదు కావ డం విశేషం. ఈ మార్కెట్‌కు 30 మంది రైతులు 75 బస్తాల్లో పత్తి తీసుకురాగా ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానంలోని 'ఈ-వేలం'లో పత్తి క్వింటాకు గరిష్ఠంగా రూ.9111, కనిష్ఠంగా రూ.5611, సగటున రూ.9011 ధరల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌కు గత వారం రోజులుగా పత్తి రాబడు లు స్వల్పంగా పెరుగుతున్నాయి.ఈనెల ఆరంభం నుంచి నిన్నటి వరకు పత్తి సగటు ధర రూ.8200 నుంచి రూ.8700 మధ్యనే ఉండ గా.. తాజాగా రూ.9011 నమోదు కావడం గమనార్హం. గతేడాది ఇదే సమయంలో పత్తి రూ.7400 నుంచి రూ.7600 మధ్యనే ఉండగా ఆ సమయంలో భారత పత్తి సంస్థ(సీసీఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) రూ.8110తో రైతుల పత్తిని కొనుగోలు చేశారు.ఉండడంతో సీసీఐ కొనుగోళ్లు ఈసారి ఉండే అవకాశం కనిపించడంలేదు.

# ఒక్క ఉద్యోగం లేదు, కోట్లాది రూపాయలు వసూలు

**హైదరాబాద్ :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టోమ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) నిరుద్యోగ యువతను దోచుకునే ఓ పెద్ద రాకెట్‌గా మారిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. జర్మనీలో ఉద్యోగాల పేరు చెప్పి 70 మందికి పైగా యువకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, వారిని నట్టేట ముంచారని సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.హరీశ్ రావు ఆరోపణల ప్రకారం, సుమారు 15 జిల్లాల నుంచి 70-75 మంది నిరుద్యోగ యువకుల నుంచి టోమ్‌కామ్ ఒక్కొక్కరి దగ్గర రూ.4.10 లక్షల చొప్పున వసూలు చేసింది. పరీక్షలు, ఇన్సూరెన్స్, వీసా ఖర్చులతో కలిపి ఇది ఒక్కో అభ్యర్థికి దాదాపు రూ.4.5 లక్షలకు చేరిందని



ఆయన వివరించారు. పేద రైతు కుటుంబాలకు చెందిన వారు తమ ఇంట్లోని మహిళల బంగారాన్ని తాకట్టు పెట్టి, అప్పులు చేసి ఈ డబ్బు కట్టారని, రెండేళ్లు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో ఇంకా వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండేళ్లు దాటినా, బాధితుల్లో ఒక్కరిని కూడా ఒక్క జర్మన్ కంపెనీ కూడా ఇంటర్వ్యూ చేయలేదని హరీశ్ రావు తెలిపారు. జర్మన్ భాషలో బీ1 పరీక్ష పాసైన వారిని, ఇప్పుడు బీ2 పాస్ కావాలని చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వీరిలో తొమ్మిది మంది జర్మనీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారంటూ టోమ్‌కామ్ ప్రచారం చేసుకున్నా, ఒక్కరు కూడా వెళ్లలేదని స్పష్టం చేశారు. ఈ అభ్యర్థులతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏదైనా వివాదం తలెత్తితే 1,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్నో కోర్టులో తేల్చుకోవాలని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. టోమ్‌కామ్ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలని ఆర్టీఐ ద్వారా అడిగినా, గడువు ముగిసినా సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు.బాధితులు రెండేళ్లుగా ఎదురుచూస్తుంటే, ఈ ఏడాది జూన్‌లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్త టోమ్‌కామ్ బ్యాచ్‌ను ప్రారంభించి ఉద్యోగ హామీలు ఇవ్వడం బాధితులను అవమానించడమేనని హరీశ్ రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని ఆయన ప్రశ్నిం చారు.ఈ మోసానికి పాల్పడిన టోమ్‌కామ్, ఫెయిర్‌ట్రేట్ ఇండియా సంస్థల నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయిని బాధితులకు తిరిగి చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. వారు కోల్పోయిన రెండేళ్ల కాలానికి, వడ్డీ భారం, మానసిక వేదనకు నష్టపరిహారం అందించాలన్నారు. చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం అందగా ఉంటుందని హరీశ్ రావు తన పోస్టులో స్పష్టం చేశారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
సోమవారం,
అక్టోబర్ 19 2026



# భారత్-వెస్టిండీస్ 5వ టీ20 రద్దు, సిరీస్ డ్రా!



బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో భారత్-వెస్టిండీస్ మధ్య జరగాల్సిన ఐదో టీ20 మ్యాచ్ అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. భారీ వర్షం కారణంగా మ్యాచ్‌కు పలుమార్లు అంతరాయం ఏర్పడింది. చివరకు వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ వేగంగా పరుగులు సాధించింది. వర్షం కారణంగా ఆట నిలిచే సమయానికి భారత జట్టు 7.4 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. ఆ తర్వాత వెస్టిండీస్ బ్యాటింగ్‌కు దిగాల్సి ఉన్నప్పటికీ వర్షం కారణంగా ఆ అవకాశం రాలేదు.మ్యాచ్ ప్రారంభమైన సమయంలో భారత బ్యాటర్లు దూకుడుగా ఆడారు. తొలి ఓవర్లలోనే భారత్ వేగంగా పరుగులు సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 2.5 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్ చేరుకుంది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున నమోదైన అత్యంత వేగవంతమైన జట్టు అర్ధశతకాల జాబితాలో ఇది కూడా చోటు సంపాదించింది. భారత బ్యాటింగ్‌లో మరో ఆసక్తికరమైన రికార్డు కూడా నమోదైంది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి ఓవర్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ (ూఎష్ట్రఱంష్ట్రవని ాష్ట్రుతీఝ) 15 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. 2026లో అతడి సిక్సర్ల సంఖ్య 70కి చేరింది. దీంతో ఒక క్యాలెండర్ ఇయర్‌లో టీ20ల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాటర్‌గా తన రికార్డును మరింత బలపరిచాడు.అయితే భారత ఇన్నింగ్స్‌కు వర్షం బ్రేక్ వేసింది. ఆట తిరిగి ప్రారంభమయ్యే పరిస్థితి కనిపించకపోవడంతో అంపైర్లు మ్యాచ్ నిర్వహణపై తుది నిర్ణయం తీసుకున్నారు. ఓవర్ల కోతకు సమయం కూడా ముందే నిర్ణయించారు. రాత్రి 7:45 గంటల ూు నుంచి ఓవర్లు తగ్గుతాయని అంపైర్లు ధృవీకరించారు. ఐదు ఓవర్ల మ్యాచ్ నిర్వహించేందుకు చివరి కటాఫ్ సమయం రాత్రి 9:41 గంటలు ూుగా ఉంది.అయినా బెంగళరులో వర్షం తగ్గలేదు. గ్రౌండ్ పరిస్థితులు ఆటకు అనుకూలంగా మారకపోవడంతో చివరకు మ్యాచ్‌ను రద్దు చేశారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఇరు జట్ల కెప్టెన్లు చేతులు కలుపుకున్నారు.దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 2-2తో డ్రాగా ముగిసింది. సిరీస్‌లో భారత్ రెండు మ్యాచ్‌లు గెలవగా, వెస్టిండీస్ కూడా రెండు విజయాలు సాధించింది. నిర్ణయాత్మక ఐదో మ్యాచ్‌పై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నప్పటికీ, చివరకు బెంగళూరులో వర్షమే చివరి మాట చెప్పింది.

# సింగిల్ ఛార్జ్‌పై 440 కి.మీ. మైలేజ్.. అదిరిపోయే ఎలక్ట్రిక్ కారు విడుదల!



స్కోడా భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ కార్ల కంపెనీలలో ఒకటి. వారి కార్లు చాలా ప్రజాదరణ పొందాయి. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్లకు భారీ డిమాండ్ ఉంది. దీనిని అనుసరించి, ప్రముఖ కార్ల కంపెనీలు పూర్తిగా ఎలక్ట్రిక్ కార్ల తయారీ రంగంలోకి ప్రవేశించాయిస్కోడా కొత్త ఎలక్ట్రిక్ కారు:

ఈ పరిస్థితుల్లో స్కోడా తన కొత్త ఎలక్ట్రిక్ కారు అయిన ఎపిక్ స్పోర్ట్‌లైన్‌ను యూరోపియన్ మార్కెట్‌లో విడుదల చేసింది. ఇది ఒక కాంపాక్ట్ ాఖఎ. దీని టాప్ వేరియంట్ అయిన 55 జుఱజ, 208 హార్స్‌పవర్‌తో విడుదల చేసింది. ఈ కారును టూ-వీల్ డ్రైవ్ కారుగా విడుదల చేశారు.బ్యాటరీ వేరియంట్:

దీని ప్రారంభ వేరియంట్‌ను 38.5 ఎెఔష్ట్ర బ్యాటరీతో పరిచయం చేశారు. దీని టాప్ వేరియంట్‌ను 55 ఎెఔష్ట్ర బ్యాటరీ వేరియంట్‌గా పరిచయం చేశారు. మొదటి వేరియంట్‌లో ాఖీూ బ్యాటరీని అమర్చారు. రెండవ వేరియంట్‌లో చీవీజ బ్యాటరీని అమర్చారు. మొదటి వేరియంట్‌ను 133 హెచ్‌పి హార్స్‌పవర్‌తో పరిచయం చేశారు. రెండవ వేరియంట్‌ను 208 హెచ్‌పి హార్స్‌పవర్‌తో పరిచయం చేశారు. మొదటి వేరియంట్‌లో 267 ఎన్ఎమ్ టార్క్ ఉండగా, రెండవ వేరియంట్‌లో 290 ఎన్ఎమ్ టార్క్ ఉంది.440 కి.మీ. మైలేజ్:38.5 ఎెఔష్ట్ర బ్యాటరీతో కూడిన వేరియంట్ ఒకే ఛార్జ్‌పై 310 కిలోమీటర్ల వరకు మైలేజీని అందిస్తుంది. టాప్ వేరియంట్ ఒకే ఛార్జ్‌పై 440 కిలోమీటర్ల వరకు మైలేజీని అందిస్తుంది. టాప్ఒకే ఛార్జ్‌పై 440 కిలోమీటర్ల వరకు మైలేజీని వేరియంట్ 7.1 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. ఐజ ఛార్జింగ్‌లో, మొదటి వేరియంట్ 23 నిమిషాల్లో, టాప్ వేరియంట్ 24 నిమిషాల్లో 80 శాతానికి ఛార్జ్ అవుతుంది.సౌకర్యాలు:ఈ రెండు వేరియంట్లను ఆటోమేటిక్ వేరియంట్లుగా పరిచయం చేశారు. ఈ రెండు వేరియంట్లు గరిష్టంగా గంటకు 160 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలవు. ఈ కారు 4,171 మిమీ పొడవు, 1,798 మిమీ వెడల్పు, 1,581 మిమీ ఎత్తు కలిగి ఉంది. ఈ కారును 5-సీటర్ కారుగా పరిచయం చేశారు. దీనికి 475-లీటర్ల ట్రంక్ ఉంది. ఈ కారుకు 19-అంగుళాల అల్లాయ్ వీల్స్ అమర్చారు. దీనికి ఎల్ఈడీ లైట్లు అమర్చారు. ఈ కారులో 360-డిగ్రీ కెమెరా సిస్టమ్, 10-స్పీకర్ల కాంటన్ ఆడియో సిస్టమ్, రిమోట్ పార్కింగ్, రివర్స్ అసిస్ట్ ఉన్నాయి. ఈ కారును భారత మార్కెట్లో ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై ఇంకా సమాచారం లేదు.

# ఆ నలుగురు సీనియర్ ఆటగాళ్లకు బీసీసీఐ షాక్..




న్యూజిలాండ్ పర్యటన కోసం బీసీసీఐ వన్డే, టెస్టు జట్లను ప్రకటించింది. టీ20 జట్టును అంతకుముందే వెల్లడించింది. ఈ ఎంపికల్లో కొందరు సీనియర్ ఆటగాళ్లకు వన్డే జట్టులో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మహమ్మద్ షమీ, రవీంద్ర జడేజా, యుజ్వేంద్ర చాహల్, భువనేశ్వర్ కుమార్ విషయంలో అభిమానులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. వచ్చే ఏడాది జరగనున్న 2027 వన్డే ప్రపంచకప్‌కు భారత జట్టును సిద్ధం చేసే క్రమంలో ఈ ఎంపికలు కీలకంగా మారవచ్చు. అయితే జట్టులో చోటు దక్కలేదని ఆటగాళ్ల కెరీర్ ముగిసిపోయిందని ఇప్పుడే చెప్పలేం. వారి ఫిట్‌నెస్, ప్రదర్శన, భవిష్యత్తులో జరిగే ఎంపికలపై అవకాశాలు ఆధారపడి ఉంటాయి.భారత జట్టు తరఫున కీలక మ్యాచ్‌ల్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మహమ్మద్ షమీకి న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన వన్డే, టెస్టు జట్లలో చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌లో షమీ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిం చాడు. ఆ టోర్నీలో కేవలం ఏడు మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. తాజా ఎంపికలకు ముందు రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో ఐదు వికెట్లు తీసినట్లు వచ్చిన నివేదికలు కూడా అతడి ఫామ్‌పై చర్చకు కారణమయ్యాయి. అయినప్పటికీ న్యూజిలాండ్ పర్యటనకు అతడిని ఎంపిక చేయలేదు. వయసు, ఫిట్‌నెస్, బౌలింగ్ సామర్థ్యం, భవిష్యత్తు ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని సెలెక్టర్లు నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. అయితే షమీ 2027 ప్రపంచకప్ ప్రణాళికల్లో లేడని బీసీసీఐ అధికారికంగా ప్రకటించలేదు.టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో అవకాశం దక్కలేదు. దీంతో అతడి వన్డే భవిష్యత్తుపై చర్చ మొదలైంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. మూడు విభాగాల్లోనూ జట్టుకు ఉపయోగపడే ఆటగాడిగా జడేజాకు గుర్తింపు ఉంది. అయినా తాజా వన్డే ఎంపికల్లో అక్షర్ పటేల్, నమన ధీర్ వంటి ఆటగాళ్లకు చోటు కల్పించారు. అయితే జడేజాను పూర్తిగా పక్కన పెట్టారని భావించడం సరికాదు. బీసీసీఐ ప్రకటించిన టెస్టు జట్టులో అతడికి స్థానం లభించింది. అంటే ప్రస్తుతం వన్డే ప్రణాళికల్లో అతడికి అవకాశం ఇవ్వకపోయినా, టెస్టు ఫార్మాట్‌లో మాత్రం జట్టు ప్రణాళికల్లో కొనసాగుతున్నాడు. 2027 ప్రపంచకప్‌కు ముందు జరిగే మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల ప్రదర్శనను బట్టి పరిస్థితులు మారే అవకాశం ఉంది.

భారత స్పిన్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ కూడా న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన జట్లలో చోటు దక్కించుకోలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో చాహల్ తన లెగ్ స్పిన్‌తో ఎన్నోసార్లు ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. మధ్య ఓవర్లలో వికెట్లు తీసే సామర్థ్యం అతడి ప్రత్యేకత. అయితే ఇప్పుడు జట్టులో స్పిన్ బౌలింగ్‌కు పోటీ పెరిగింది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, ఇతర స్పిన్నర్లు సెలెక్టర్ల పరిశీలనలో ఉన్నారు. చాహల్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలికినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో అతడి అంతర్జాతీయ భవిష్యత్తుపై మరింత చర్చ జరుగుతోంది. అయినా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు దూరమవడం అంటే వన్డేలు, టీ20లకు కూడా వీడ్కోలు పలికినట్లుకాదు. చాహల్ మళ్లీ జట్టులోకి రావాలంటే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తన ఫామ్‌ను నిరూపించుకోవాల్సి ఉంటుంది.టీ20ల్లో అవకాశం రావడం సానుకూల పరిణామమే అయినా, వన్డేల్లో చోటు దక్కాలంటే ఆ ఫార్మాట్‌కు అవసరమైన ప్రదర్శనతో సెలెక్టర్లను ఆకట్టుకోవాలి.

## కోహ్లీ కంటే ఖతర్నాక్ ప్లేయర్స్.. కట్‌చేస్తే.. బ్యాడ్‌లక్‌తో టీమిండియాకు దూరమైన ముగ్గురు..!



కుడిచేతి వాటం బ్యాటర్ విరాట్ కోహ్లీ (ఎఱతీష్ ఖశీష్ట్రశ్రీఱ) భారత క్రికెట్ చరిత్రలో గొప్ప ఆటగాళ్లలో ఒకడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు నిలకడైన ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అందుకే ఎంతో మంది యువ క్రికెటర్లకు విరాట్ కోహ్లీలా ఉన్నత స్థాయికి చేరుకోవాలనే కల ఉంటుంది. అయితే ఒకప్పుడు ముగ్గురు భారత ఆటగాళ్లను విరాట్ కోహ్లీ కంటే కూడా ఎక్కువ ప్రతిభావంతులుగా భావించేవారు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లో తమ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో నిరూపించుకోలేకపోవడంతో జట్టులో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోలేకపోయారు. ఇంతకీ ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం.మనీష్ పాండే..2009లో ఐపీఎల్‌లో సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచిన మనీష్ పాండే .. కెరీర్ ఆరంభంలోనే తన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. 2016లో సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేలో అజేయంగా 104 పరుగులు చేసి భారత్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. ఆ ఇన్నింగ్స్‌తో తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు. అయితే నిలకడ లేకపోవడం, స్ట్రైక్ రేట్ వంటి అంశాలు అతడి కెరీర్‌పై ప్రభావం చూపాయి. దీంతో జట్టులో తన స్థానాన్ని శాశ్వతం సుకోలేకపోయాడు. తరచూ జట్టులోకి రావడం, బయటకు వెళ్లడం జరుగుతూ వచ్చింది.బెంగాల్‌కు చెందిన బ్యాటర్ మనోజ్ తివారీ (మీఖఅశీఎ ఎఱఖఝతీఎ)ను ఒకప్పుడు కెవిన్ పీటర్సన్ వంటి స్టార్ ఆటగాళ్లతో పోల్చేవారు. దేశవాళీ క్రికెట్‌లో తన జట్టు తరఫున ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో అతడిని విరాట్ కోహ్లీ కంటే కూడా ప్రమాదకరమైన బ్యాటర్‌గా కొందరు భావించేవారు. అయితే గాయాలు, జట్టులో చోటు కోసం తీవ్ర పోటీ కారణంగా మనోజ్ తివారీ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆశించిన స్థాయికి చేరుకోలేకపోయాడు. అతడిపై ఉన్న అంచనాలకు తగ్గట్టుగా సుదీర్ఘ కెరీర్‌ను కొనసాగించలేకపోయాడు.సౌరభ్ తివారీ..ఈ జాబితాలో చివరి పేరు జార్ఖండ్‌కు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ సౌరభ్ తివారీ (ఝఖబతీఖఎష్ట్ర ఎఱఖఝతీఎ). పొడవాటి జుట్టు, బలమైన శరీరాకృతి, భారీ సిక్సర్లు కొట్టే సామర్థ్యంతో అతడిని 'ఎంఎస్ ధోనీ క్లోన్', 'జూనియర్ ధోనీ' అని పిలిచేవారు. 2008లో విరాట్ కోహ్లీ నాయకత్వంలోని భారత అండర్-19 జట్టులో సౌరభ్ తివారీ భాగంగా ఉన్నాడు.

# ఇంటర్నెట్ మార్కెట్‌లో గుత్తాధిపత్యం.. శాటిలైట్ సేవలతో ధరలు దిగొస్తాయా?




హైదరాబాద్ శివారులోని ఓ చిన్న పట్టణంలో ఆఫీస్ బ్రాడ్‌బ్యాండ్ తరచూ మొరాయిస్తుండటంతో, డెడ్‌లైన్ ఒత్తిడిలో మొబైల్ హాట్‌స్పాట్, పొరుగింటి వైఫైపై ఆధారపడాల్సిన పరిస్థితి ఒక వినియోగదారుడికి ఎదురైంది. ప్రతినెలా బిల్లు కట్టి ఫిర్యాదు చేయడం, సమస్య పరిష్కారం కోసం ఎదురుచూడటం అక్కడి వినియోగదారులకు పరిపాటిగా మారింది. దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ విస్తరణ రికార్డు స్థాయిలో సాగుతున్న వేళ, క్షేత్రస్థాయిలో నాణ్యత మాత్రం ఇలాంటి సమస్యల నడుమ కొట్టుమిట్టాడుతోంది.ఆగస్టు 2026 అధికారిక నివేదిక ప్రకారం, దేశంలో మొత్తం బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ల సంఖ్య 1.1 బిలియన్లకు (1,101.21 మిలియన్లు) చేరింది. అయితే ఈ మార్కెట్లో దాదాపు 84 శాతం వాటా రెండు ప్రధాన సంస్థల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. జియో 538.03 మిలియన్ల (48.86%) కనెక్షన్లతో మొదటి స్థానంలో నిలవగా, ఎయిర్‌టెల్ 386.39 మిలియన్ల (35.09%) కనెక్షన్లతో రెండో స్థానంలో ఉంది. మిగిలిన వాటాలో వీఐ 130.88 మిలియన్లు, బీఎస్ఎన్ఎల్ 27.82 మిలియన్లు, ఏసీటీ 2.48 మిలియన్ల కనెక్షన్లను కలిగి ఉన్నాయి.ఈ ఆధిపత్యం నడుమ శాటిలైట్ ఇంటర్నెట్ ప్రవేశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. స్టార్‌లింక్ జూన్ 2025లోనే జీఎంపీసీఎస్ లైసెన్స్, జూలై 2025లో ఇన్-స్పేస్ అనుమతులు సాధించినప్పటికీ, వాణిజ్య సేవలు ప్రారంభించడానికి అవసరమైన భద్రతా అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపుల దశలోనే నిలిచిపోయింది. వన్‌వెబ్, జియో శాటిలైట్ విభాగాలు సైతం ఇదే అనుమతుల ప్రక్రియను ఎదుర్కొంటున్నాయి. నిబంధనల అమలు నిష్పాక్షికంగా ఉందని ప్రభుత్వం చెబుతుండగా, మార్కెట్ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎలాన్ మస్క్ ఆరోపిస్తున్నారు. శాటిలైట్ నెట్‌వర్క్‌ల భద్రత అంశాలు క్షేత్రస్థాయిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.అండమాన్ నికోబార్ దీవుల్లో డ్రగ్స్ వేటలో, మణిపూర్‌లో మిలిటెంట్ల వద్ద అనధికార స్టార్‌లింక్ టెర్మినల్స్ పట్టుబడ్డాయి. అంతర్జాతీయంగా అమెజాన్ అక్రమ గనుల తవ్వకాలు, మయన్మార్ స్కామ్ కేంద్రాలు, ఉక్రెయిన్‌లో రష్యా సైనిక బలగాల వద్ద కూడా ఈ పరికరాలు కనిపించాయి. సంస్థ నిబంధనలను ఉల్లంఘించిన వేలాది టెర్మినళ్లను నిలిపివేసినప్పటికీ, స్థానిక నిఘా వ్యవస్థల పర్యవేక్షణకు చిక్కకుండా పనిచేసే స్వభావం వీటికి ఉండటంతో నియంత్రణ పెద్ద సవాలుగా మారింది.దేశంలో ఫైబర్, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ విస్తరించిన ప్రాంతాల్లో కొత్త శాటిలైట్ సంస్థల రాక వల్ల నెలవారీ ధరలు తగ్గే అవకాశం తక్కువగానే కనిపిస్తోంది. జియో, ఎయిర్‌టెల్ 300 ఎంబీపీఎస్ వేగంతో కూడిన ఫైబర్

# బిగ్ బ్రేకింగ్.. కొత్త వడ్డీ రేట్లు ప్రకటించిన ఆర్బీఐ..

వడ్డీ రేట్లపై ఆర్బీఐ బిగ్ అనౌన్స్‌మెంట్ చేసింది. వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 5.50 శాతానికి చేర్చింది. అక్టోబర్ 5వ తేదీ నుంచి 7వ తేదీన ఆర్బీఐ ద్రవ్య విధాన పరపతి సమావేశాలు నిర్వహించారు. ఈ మీటింగ్‌లో రెపో రేట్లపై చర్చించిన అనంతరం ఈ ప్రకటన జారీ చేశారు. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని గత కొద్ది కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. పలు ఏజెన్సీలు, బిజినెస్ అనలిస్టులు కూడా రెపో రేటు పెంచే అవకాశముందని అంచనాలు వేశారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ఆర్థిక వ్యవస్థపై ఎల్‌నినో ప్రభావం క్రమంలో ఆర్బీఐ వడ్డీ రేట్లను ఎలా ఉంచుతుందనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. దీంతో ఆర్బీఐ ప్రకటన కోసం ఎదురుచూశారు. ఇప్పుడు ఎట్టకేలకు ఆర్బీఐ నుంచి ప్రకటన వచ్చింది. ఊహించినదే జరిగింది..ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచనుందని గత కొద్ది రోజులుగా వార్తలు




వస్తున్నాయి. ఇప్పుడు అందరూ అనుకున్నదే జరిగింది. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచుతున్నట్లు ప్రకటించింది. ఆర్బీఐ ప్రకటనతో స?క్ మార్కెట్లు కుప్పకూలాయి. 400 పాయింట్లకు పైగా నష్టంతో సెన్సెక్స్ కొనసాగుతుండగా.. నిఫ్టీ 170 పాయింట్లకుపైగా నష్టంతో కొనసాగుతోంది. రూపాయి మారకపు విలువ 10 పైసలు క్షీణించింది. రెపో రేరటు పెంపుతో ఈఎంఐలు కడుతున్నవారిపై భారం పడనుంది. ఫ్లోటింగ్ వడ్డీ రేటు ప్రకారం లోన్లు తీసుకున్నవారికి ఈఎంఐలు పెరగనున్నాయి. అలాగే కొత్తగా లోన్లు తీసుకోవాలన్నా అధిక వడ్డీ రేట్లు పడతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసినవారికి, కొత్త ఎఫ్‌డీ చేసేవారికి మాత్రం దీని వల్ల లాభం జరగనుంది. వడ్డీ రేట్లు పెరగడం వల్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ల వల్ల అధిక ఆదాయం లభిస్తుంది. కొంతమందికి నష్టం జరగనుండగా.. మరికొంతమందికి రెపో రేటు పెంపు వల్ల లాభం జరగనుందని చెప్పవచ్చు.మరింత పెరుగుతాయా..?

అయితే ఆర్బీఐ రెపో రేటును రానున్న రోజుల్లో మరింత పెంచే అవకాశముందని తెలుస్తోంది. విడతల వారీగా వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని సమాచారం. వచ్చే సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే ఛాన్స్ ఉండగా.. విడతల వారీగా 125 బేసిస్ పాయింట్ల మేర పెంచనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2023లో ఆర్బీ వడ్డీ రేట్లను పెంచగా.. 2025లో తగ్గించింది. మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచింది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# పెళ్లి కాకున్నా బిడ్డ కావాలనుంది! అనుపమ బోల్డ్ కామెంట్స్




'క్రేజీ కళ్యాణం' సినిమా విశేషాలను పంచుకునే క్రమంలో అనుపమ పరమేశ్వరన్ చేసిన కొన్ని కామెంట్స్ ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సమాజంలో వివాహం, కుటుంబ బంధాలు, మహిళల పాత్రపై ఉన్న మూస ధోరణులను ప్రశ్నిస్తూ అనుపమ కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడారు. పెళ్లి చేసుకోకపోయినా ఫర్వాలేదు, పిల్లల్ని కనండి అని నరేశ్ గతంలో చెప్పిన మాటను సమర్థిస్తూ.. తన అమ్మ కూడా తనతో ఇదే చెబుతుందని అనుపమ చెప్పడం ఇప్పుడు తెలుగు టూ స్టేట్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. అంతేకాదు అనుపమ తనకు పెళ్లికి ముందే ఒక బిడ్డ కావాలనే కోరిక ఉండేదని.. చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో తనకు అసలు పెళ్లవుతుందో లేదో తనకే స్పష్టత లేదని.. కానీ, ఒక పాపనో బాబునో పెంచుకోవాలనే కోరిక మాత్రం బలంగా ఉందంటూ చెప్పుకొచ్చింది. అందుకోసం అడాప్షన్ ద్వారానో లేదా ఐవీఎఫ్ ఆప్షన్స్ ఉన్నాయి కదా. అంటూ.. నిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని.. ఆడపిల్లల నిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని.బయటకు వెళ్లి అలిసిపోయి ఇంటికి వచ్చాక మహిళనిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని. ఒక్కతే వంటింట్లోకి వెళ్లి వంట చేయాల్సి రావడం, పురుషులు విశ్రాంతి తీసుకోవడం సరైన పద్ధతి కాదంటూ చెప్పుకొచ్చింది. ఇంట్లో పనులను ఇద్దరూ సమానంగా పంచుకోవాలి. కనీసం ఆమెకు తోడుగా నిలిచే పార్టనర్ ఉండాలంటూ.. తన ఆలోచనలను కుండబద్దలు కొట్టినట్టుగా అందరితో పంచుకుంది ఈ హీరోయిన్.



# బాడీ షేమింగ్‌తో ఎన్నో ఇబ్బందులు

సినిమా ఇండస్ట్రీలో అందం, ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా హీరోయిన్లు తమ శరీరాకృతిపై ఎన్నో విమర్శలు ఎదుర్కొంటుంటారు. ఎంత మంచి నటన కనబరిచినా.. కొందరు మాత్రం వారి రూపాన్ని ఆధారంగా చేసుకుని ట్రోలింగ్ చేస్తుంటారు. అలాంటి అనుభవాలను ఎదుర్కొన్న నటీమణుల్లో మలయాళ బ్యూటీ మంజిమా మోహన్ కూడా ఒకరు. తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులకు దగ్గరైన ఈ అందాల భామ.. ఒకప్పుడు తన నటనతో గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఇప్పుడు ఆమె సినిమాలకు దూరంగా ఉండటం, బాడీ షేమింగ్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారుతున్నాయి. మంజిమా మోహన్ బాలనటిగా తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత హీరోయిన్‌గా మారి మలయాళం, తమిళ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అక్కినేని నాగచైతన్య హీరోగా నటించిన 'సాహసం శ్వాసగా సాగిపో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో లీలా పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా చైతన్యతో ఆమె కెమిస్ట్రీకి మంచి గుర్తింపు లభించింది.అనంతరం నందమూరి బాలకృష్ణ నటించిన 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంలో నారా భువనేశ్వరి పాత్రలో కనిపించింది. మరోవైపు తమిళ నటుడు విష్ణు విశాల్ నటించిన 'ఎఫ్ఐఆర్' సినిమాలోనూ కీలక పాత్ర పోషించింది. ఇలా భాషతో సంబంధం లేకుండా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించింది. వ్యక్తిగత జీవితంలోనూ మంజిమా మోహన్ వార్తల్లో నిలిచింది. తమిళ నటుడు గౌతమ్ కార్తీక్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. కొంతకాలం ప్రేమలో ఉన్న ఈ జంట 2022 నవంబర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. వీరి పెళ్లి వార్త అప్పట్లో సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. సినిమాల్లో నటించేటప్పుడు హీరోయిన్ల రూపం, బరువు గురించి

# విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక.. ఇంద్రకీలాద్రిపై సందడి



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నటి రష్మిక మందన్న నటించిన రణబాలి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవలే థియేటర్లోకి వచ్చిన రణబాలి సినిమా పాజిటివ్ టాక్ తో దూసుకుపోతుంది. కాగా తాజాగా విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఈ జంటను చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపించారు. తమ అభిమాన తారలతో ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు భక్తులు, అభిమానులు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. విజయ్, రష్మిక ఆలయానికి వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు వారిని చూసేందుకు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చారు.విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలను ఒకేచోట చూసిన అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. వారితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ప్రయత్నించారు. దీంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. ఈ జంటకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలోనూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటించడం అభిమానులకు ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన చిత్రాలు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. ప్రస్తుతం వీరి కలయికలో వచ్చిన రణబాలి సినిమా థియేటర్లలో సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతుంది.




# ఓటీటీలోకి వచ్చేస్తున్నా నాని ది ప్యారడైజ్.

నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' (ుష్ట్రవ ూఋతీఋుఎఅంవ) ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24, 2026న థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి రోజే భారీ వసూళ్లు సాధించి నాని కెరీర్‌లోనే అత్యధిక ఓపెనింగ్ అందుకున్న సినిమాగా నిలిచింది. ప్రస్తుతం ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ గురించి ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. నాని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ది ప్యారడైజ్ డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అక్టోబర్ 23 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. 'ది ప్యారడైజ్' కథ 1980ల నాటి సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నేపథ్యంలో సాగుతుంది. సమాజంలో అణచివేతకు గురైన సవారీ తెగ ప్రజల జీవన పరిస్థితులు, వారి హక్కుల కోసం చేసే పోరాటం ఈ కథకు ప్రధాన నేపథ్యం. పేదరికం, సామాజిక వివక్ష, అధికార దుర్వినియోగం వంటి అంశాలను యాక్షన్‌తో మేళవిస్తూ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రాన్ని రూపొందించారు.ఈ సినిమాలో నాని జడల్ అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించారు. తన ప్రజలకు ఎదురవుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ.., వారిని అణచివేసే శక్తులను ఎదుర్కొనే వ్యక్తిగా ఆయన పాత్ర సాగుతుంది. మోహన్ బాబు, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. యాక్షన్‌తో పాటు సామాజిక అంశాలు, ఎమోషన్స్ కు ప్రాధాన్యం దర్శకుడు ఈ సినిమాను తెరకెక్కించాడు. దసరా సినిమాతో నాని కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, ఈ చిత్రంలోనూ రా అండ్ రస్టిక్ మేకింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. జడల్ పాత్ర కోసం నాని ప్రదర్శించిన కొత్త బాడీ లాంగ్వేజ్, మాస్ లుక్, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచాయి.'ది ప్యారడైజ్' థియేటర్లలో విడుదలైన తొలి రోజే భారీ వసూళ్లతో వార్తల్లో నిలిచింది. ట్రేడ్




# ఓటీటీలో దుమ్మురేపుతున్న తెలుగు కామెడీ సిరీస్..

సోషల్ మీడియా తెగ ట్రెండ్ అవుతున్న క్రేజీ మూవీ.. తెలుగు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కంటెంట్ ఓరియంటెడ్ వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న సిరీస్‌లు రికార్డు స్థాయి వ్యూస్‌ను సొంతం చేసుకుంటున్నాయి. తాజాగా టాలీవుడ్ వర్గాల్లో ఎంతో ఆసక్తిని రేకెత్తించిన రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్ 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' డిజిటల్ రంగంలో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.జుశ్రీఅస్త్రఅఎశ్రీవ దీుఎష్ట్రఅశ్రీవతీ వీశీజ
హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.యూట్యూబ్ కామెడీ వీడియోలతో 'వైవా హర్ష'గా పాపులర్ అయిన హర్ష చెముడు, సహాయ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ

# హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరి.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224